కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శనివారం 24 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 141, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

# హీరో రవితేజకు గాయం

## స్వల్ప సర్జరీతో ఇంట్లోనే రెస్ట్



హైదరాబాద్ ఆగస్ట్ 23(నిఘా న్యూస్) మాస్ మహారాజా రవితేజకు షూటింగ్ లో గాయాలు అయినట్లు తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం భాను దర్శకత్వంలో తన 75వ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ లో రవితేజ కుడి చేతికి గాయమైనట్లుగా తెలుస్తోంది. గాయంతోనే రవితేజ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు. అయితే కుడి చేతికి అయిన గాయం ఎక్కువ ..మిగతా 2లో



## డెమొక్రటిక్ అభ్యర్థిగా... కమలా హ్యారిస్ నామినేషన్

తనతల్లి దీవెనలు పైనుంచి ఉన్నాయని వ్యాఖ్య

2



## అనిల్ అంబానీపై సెబీ వేటు

### 25 కోట్ల జరిమానా

### మరో 24 సంస్థలపైనా నిషేధం

ముంబై ఆగస్ట్ 23(నిఘా న్యూస్) ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. 'రిలయన్స్ హోమ్ ఫైనాన్స్' లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపజేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.అనిల్ అంబానీపై సెబీ ..మిగతా 2లో

# ప్రతీ గ్రామానికి... సిమెంటు రోడ్డు

## రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు

నియోజక వర్గానికి ఎమ్మెల్యే, గ్రామానికి సర్పంచ్ కూడా అంతే ముఖ్యం



ఈ ఏడాదికి నరేగా కింద 4,500 కోట్ల పనులకు అనుమతి

- కాంట్రాక్టర్ల మేలు కోసమే పనులు చేసిన జగన్
- వైకాపా ప్రభుత్వంలో వచ్చాక నేతల జేబుల్లోకి నరేగా నిధులు
- నరేగా కింద వంద రోజులు పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత
- ఈ ఏడాది 84 లక్షల కుటుంబాలకు పని దొరుకుతుంది
- రాష్ట్రాన్ని పట్టుకుని వేలాడుతున్న జగన్ భూతం
- స్వర్ణ వానపల్లి గ్రామసభలో సీఎం చంద్రబాబు

అంబేద్కర్ కోనసీమ ఆగస్ట్ 23 (నిఘా న్యూస్): జగన్ లాంటి వ్యక్తులు ఈ సమాజానికి చేటు అని, కానీ జగన్ అనే భూతం ఇంకా ఈ రాష్ట్రాన్ని పట్టుకుని వేలాడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఆ భూతాన్ని ప్రజలు శాశ్వతంగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని చంద్రబాబు అన్నారు. గత 5 ఏళ్ళలో గ్రామాలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదని సర్పంచులని వేధించారని అన్నారు. నియోజక వర్గానికి ఎమ్మెల్యే ఎంత ముఖ్యమో, గ్రామానికి సర్పంచ్ కూడా అంతే ముఖ్యం అని అన్నారు. చివరకు గత 5 ఏళ్ళలో, స్థానిక సంస్థల ఎన్నికలని అపహాస్యం చేశారని అన్నారు. ఐదేళ్లపాటు ..మిగతా 2లో



## రష్యా-ఉక్రెయిన్ యుద్ధ విరమణకు భారత్ సహకారం

### ఇరు దేశాలు కలిసి సంప్రదింపులు జరపాలి

### ఉక్రెయిన్ పర్యటనలో ప్రధాని మోడీ

### ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు

కీవ్ ఆగస్ట్ 23 (నిఘా న్యూస్): ఉక్రెయిన్- రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇందుకోసం అన్నివిధాలా సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. యుద్ధం కొనసాగుతోన్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధాని మోదీ. ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భాగస్వామ్య పక్షాల మధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించినట్లు పేర్కొంది. మోదీ ఉక్రెయిన్ పర్యటన చరిత్రాత్మకమన్న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఇక్కడ సాధ్యమైనంత త్వరగా శాంతి నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మోదీ స్పష్టం చేశారని అన్నారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ఆహార, ఇంధన భద్రతతో పాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారని అన్నారు. మరోవైపు, గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యాన్ని కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరినట్లు చెప్పారు. 'సమస్య పరిష్కారం కోసం ఇరుపక్షాలు ..మిగతా 2లో

## కొత్త ప్రభుత్వానికి... చిప్ప చేతికిచ్చిన బీఆర్ఎస్



హైడ్రా విషయంలో బీఆర్ఎస్ నేతలు మినహాయింపు కోరడం విచిత్రం
రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేయడం సరికాదు
అక్రమ కట్టడాలకు గత ప్రభుత్వానిదే బాధ్యత
ఎమ్మెల్సీ కోదండరాం విమర్శలు

2

## నేపాల్‌లో 14 మంది భారతీయ పర్యాటకుల మృతి





### నేపాల్ పర్యటనకు వెళ్లిన ఉత్తర ప్రదేశ్ వాసులు

### తనాహున్ జిల్లాలో నదిలో పడిన బస్సు

ఖాట్మండు ఆగస్ట్ 23 (నిఘా న్యూస్): నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాట్మండు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడిరచారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా మరో 14 మంది మృతదేహాలను ..మిగతా 2లో

# రేవంత్ నేతృత్వంలో... ప్రాజెక్టుల పూర్తికి స్పీడ్ పథకం

## వివిధ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసే ప్రయత్నం

### స్పీడ్ పేరుతో కొత్తగా కార్యాచరణకు శ్రీకారం



హైదరాబాద్ ఆగస్ట్ 23 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక మిషన్ చేపట్టింది. స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ(స్పీడ్) పేరుతో కొత్త కార్యాచరణ రూపొందించింది. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 19 ప్రాజెక్టులు, పనులను స్పీడ్ పరిధిలోకి తెచ్చింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని స్వయంగా పర్యవేక్షిస్తారు. పనులతీరు,పురోగతిపై సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థవంతంగా పూర్తి చేయాలనేది స్పీడ్ ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రామాణికమైన మౌలిక సదుపాయాల కల్పనలో వివిధ విభాగాల మధ్య ఉన్న అడ్డంకులు, అవరోధాలు అధిగమించేందుకు స్పీడ్ ప్రత్యేక చొరవ తీసుకోనుంది. స్పీడ్ కింద చేర్చిన పనుల పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి నెలకోసారి సమీక్ష నిర్వహిస్తారు. దీని వల్ల ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా ..మిగతా 2లో

## టీ ఫైబర్‌కు... 1779 కోట్ల వడ్డీ లేని రుణం

కేంద్రమంత్రి సింధియాను కోరిన సీఎం రేవంత్



2



## తెలంగాణలో జాతీయ క్రీడలకు అవకాశం ఇవ్వండి

### ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

గతంలో నిర్వహించిన అనుభవం ఉంది
కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సీఎం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ ఆగస్ట్ 23 (నిఘా న్యూస్): ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనుసుఖ్ ..మిగతా 2లో

## సినీ నటి హేమపై మా సస్పెన్షన్ ఎత్తివేత



హైదరాబాద్ ఆగస్ట్ 23(నిఘా న్యూస్) సినీనటి హేమపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఆదేశాలతో హేమపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎగ్జిక్యూటివ్ ..మిగతా 2లో

## హత్యాచార నిందితుడికి జ్యుడీషియల్ కస్టడీ

కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురు వైద్యులను విచారించిన సీబీఐ



2

## మొబైల్ యాప్‌తో... రుణమాఫీ సమస్యల పరిష్కారం

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి



2



## రష్యా-ఉక్రెయిన్ యుద్ధ విరమణకు
# భారత్ సహకారం

**మొదటి పేజీ తరువాయి...**

పరస్పరం చర్చించుకోవాల్సిన అవసరముందనే భారత్ అభిప్రాయమని' విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకునేందుకు ఇరువురు నేతలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడి పుతిన్‌తో జుల్కెలో మోదీ జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీకి వివరించారని అన్నారు. జెలెన్‌స్కీతో భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరినట్లు భారత ప్రభుత్వం వెల్లడిరచింది. వ్యవసాయం, ఆరోగ్యం, సంస్కృతి, మానవతా సాయం అంశాలపై పరస్పరం సహకరించు కోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారని, ఉక్రెయిన్‌లో యుద్ధానికి సంబంధించే ఎక్కువ మాట్లాడుకున్నట్లు తెలిపింది.

## సినీ నటి హేమపై
# మా సస్పెన్షన్ ఎత్తివేత

**మొదటి పేజీ తరువాయి...**

కమిటీ ఆమోదం తెలిపింది. గత కొన్ని రోజుల కిందట బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో సినీ నటి హేమను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని హేమ స్పష్టం చేశారు. హేమను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆమెను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో మరోసారి వీరిడియాకు ముందుకు వచ్చిన హేమ, వీరిడియాలో వస్తున్న నిరాధారమైన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని, తనని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు. తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని, దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకున్నట్లు నివేదికలు సమర్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో 'మా' అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ 'మా' అధ్యక్షుడు మంచు విష్ణుకు లేఖతో పాటు, మెడికల్ సర్టిఫికెట్‌లను పంపారు. హేమ పంపిన ఆధారాలను పరిశీలించిన 'మా' ఎగ్జిక్యూటివ్ కమిటీ అన్ని అంశాలను పరిశీలించి, ఆమెపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది.

# అనిల్ అంబానీపై సెబీ వేటు

**మొదటి పేజీ తరువాయి...**

రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్య కలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌ను సైతం సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నిధులను మళ్లించారని సెబీ తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్‌ఎఫ్‌హెచ్‌ఎల్ డైరెక్టర్ల బోర్డు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ.. వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబంధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా లేదా మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబీ తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించటంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్‌ఎఫ్‌హెచ్‌ఎల్ దివాలా తీసి ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణాళికకు వెళ్లాల్సివచ్చిందని పేర్కొంది. తద్వారా పబ్లిక్ షేర్‌హోల్డర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వివరించింది. ఉదాహరణకు 2018లో కంపెనీ షేరు ధర రూ.59.60 వద్ద ఉందని తెలిపింది. 2020 నాటికి కంపెనీ మోసం బయటకు రావడం, నిధులు అడుగంటిపోవటంతో షేరు విలువ రూ.0.75కు పడిపోయినట్లు గుర్తుచేసింది. ఇప్పటికీ తొమ్మిది లక్షల మంది వాటాదారులు నష్టాలతో కొనసాగుతున్నారని వివరించింది. అనిల్ అంబానీతో పాటు మరికొందరు కీలక అధికారులపైనా సెబీ భారీ జరిమానా విధించింది. మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల అపరాధ రుసుము చెల్లింపునకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించినందుకుగానూ వాటిపై చర్యలు తీసుకుంది. 2022లోనూ సెబీ వీరందరిపై నిషేధం విధించడం గమనార్హం.

# తెలంగాణలో జాతీయ క్రీడలకు అవకాశం ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి...**

మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అ÷%-%లథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో%-%ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ప్రతీ గ్రామానికి సిమెంటు రోడ్డు

**మొదటి పేజీ తరువాయి...**

జగన్ పరదాల పాలన చేశారంటూ విమర్శించారు. జగన్ సభలు, పర్యటనలు చేయాలంటే స్కూళ్లు మూసేసేవారని, చెట్లు నరికి వేసేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే తాము పేద ప్రజలకు న్యాయం జరిగే పాలనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం అన్నారు. 2014-19 మధ్య గ్రామాభివృద్ధికి స్వర్ణయుగం అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేట మండలం వానపల్లిలో శుక్రవారం సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా స్వర్ణ వానపల్లి గ్రామసభకు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామసభలు పెట్టి ఈ ఏడాది నరేగా కింద రూ.4,500 కోట్ల పనులకు అనుమతి తీసుకున్నాం. నరేగా కింద వంద రోజులు పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ పథకం కింద ఈ ఏడాది 84లక్షల కుటుంబాలకు పని దొరుకుతుంది. గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఇబ్బంది పడ్డారు. వైకాపా సభలకు వెళ్లినవారు బయటకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టారు. గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం. గత ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని అనినారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక నరేగా నిధులు నేతల జేబుల్లోకి వెళ్లాయి.




2014%-%19 మధ్య 27,444 కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు వేశాం. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేస్తాం. పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం చేస్తాం. గ్రామాల్లోని పేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాం. ఇళ్లకు విద్యుత్, సురక్షిత తాగునీరు ఇచ్చే బాధ్యత మాది. వైకాపా పాలనకు, మా పాలనకు బేరీజు వేయండి. మా హయాంలో వేసిన వీధిదీపాలను కూడా వైకాపా నేతలు దొంగిలించుకు పోయారు. వైకాపా భూతాన్ని పూర్తిగా భూ స్థాపితం చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. కేంద్రం సాయంతో గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. నిరుద్యోగ యువతకు ఉపాధి ఎలా కల్పించాలనే ఎప్పుడూ ఆలోచిస్తుంటా. 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నామని సీఎం వివరించారు. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరదాల పాలన చేశారంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్ సభలు, పర్యటనలు చేయాలంటే పాఠశాలలు మూసివేశారని, చెట్లు నరికి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రావాలంటే పరదాలు కట్టాలని, ప్రతిపక్షాలను హౌస్ అరెస్టులు చేయాల్సిందే అంటూ ధ్వజమెత్తారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఎన్డీయే. సింపుల్ గవర్నెన్ సింపుల్ గవర్నమెంట్ మాది. గ్రామ అవసరాల కోసమే పనులు చేయాలి తప్ప కాంట్రాక్టర్ల అవసరాలు కోసం కాదు. ఉపాధి హామీ పథకం ద్వారా 100 పని దినాలు కల్పించేందుకు రూ.4,500 కోట్లు మంజూరు చేశాం. 87 పనులు ద్వారా రూ.54లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో రౌడీయిజం చేశారు. 57శాతం ఓట్లు వేసి 93శాతం గెలిపించారు. జగన్ లాంటి భూతాన్ని భూస్థాపితం చేయాలి. జగన్‌కు రంగుల పిచ్చి ఉంది. గత టీడీపీ ప్రభుత్వం వేసిన దీపాల్లో 43శాతం వెలగకుండా చేశారని మండిపడ్డారు.

## కొత్త ప్రభుత్వానికి...
# చిప్ప చేతికిచ్చిన బీఆర్ఎస్

**హైదరాబాద్ ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** రైతులను కొందరు రెచ్చగొట్టి ధర్నాలు చేయిస్తున్నారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో కోదండరాం వీరిడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతిలో పెట్టి పోయిందని విమర్శించారు. రుణమాఫీ చాలామందికి అయిందని కొన్ని టెక్నికల్ ఇబ్బందులతో కొందరికి రుణమాఫీ కాలేదని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కట్టడాలకు గత ప్రభుత్వం పర్మిషన్ ఎందుకు ఇచ్చారంటే బీఆర్ఎస్ నాయకుల వద్ద సమాధానం లేదని అన్నారు. హైడ్రా విషయంలో తమకి మినహాయింపు ఇవ్వమని బీఆర్ఎస్ నేతలు కోరడం విచిత్రంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం చెరువులను నాశనం చేసిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించలేదని అన్నారు. తనకు ఎమ్మెల్సీ రావడం ఉద్యమకారులకు ఇచ్చిన గుర్తింపుగా చూస్తున్నారని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ ఒక పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారు. రాజీవ్ విగ్రహం విషయంలో కత్తులు దుయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారులు అని బయటకి వచ్చేవాళ్లు నిష్పక్షపాతంగా ఉండాలని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం పెడుతామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. తాత్సారం చేయకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయడం మంచి నిర్ణయమని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తే అభ్యతరం ఉండదన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే అభ్యంతరమా అని అన్నారు. తెలంగాణలోనే రైతులకు ఇచ్చే రుణాలు తక్కువే అని చెప్పారు. జనాలకి



దూరం అవుతానని సెక్యూరిటీ వద్దు అన్నానని కోదండరాం వెల్లడించారు. తనను లోక్ సభకు పోటీ చేయమని కేసీఆర్ అడిగారు. తాను నో చెప్పానని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి సహకరిస్తామని కేసీఆర్‌కి చెప్పానని, ఆయన పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని అన్నారు.

## రేవంత్ నేతృత్వంలో...
# ప్రాజెక్టుల పూర్తికి స్పీడ్ పథకం

**మొదటి పేజీ తరువాయి...**

నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుంది. పట్టణాలు సహా అన్ని ప్రాంతాల్లోని అభివృద్ధి పనులపై స్పీడ్ దృష్టి కేంద్రీకరిస్తుంది. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఆయా విభాగాలు ప్రత్యేక విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రమం తప్పకుండా పనితీరు సమీక్షించుకుని పర్యవేక్షణకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, పనులపై సంబంధిత విభాగాలు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తాయి. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసు కునేందుకు వీలుగా ప్రణాళిక విభాగం ఆన్‌లైన్ పోర్టల్ రూపొందిస్తుంది. ఏ రోజుకు ఎంత పని జరిగిందనే అప్ డేట్ డేటాను అందులో పొందుపరచాలి. ఏ గడువులోగా ఎంత పని జరుగు తుందనే నిర్ణీత కాల వ్యవధిని ఆయా విభాగాలు ఆన్ లైన్ పోర్టల్లో అప్డేట్ చేయాలి. ఎప్పటివరకు ఏయే పనులు పూర్తవుతాయనే అంచనాలను సైతం పోర్టల్‌లో ఉంచాలి. స్పీడ్ ప్రోగ్రామ్‌లోని 19 ప్రాజెక్టులు వివరాలు ఇలావున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్,శాటిలైట్ టౌన్ల అభివృద్ధి, మెట్రో రైలు విస్తరణ, జీహెచ్‌ఎంసీ పునర్ వ్యవస్థీకరణ, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం, మహిళా శక్తి పథకం అమలు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం,రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సంస్థాగత అభివృద్ధి, ఐటీఐలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, కొత్త ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణం,15 కొత్త నర్సింగ్, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు ఏర్పాటు, హెల్త్ టూరిజం ప్రమోషన్, ఎకో టూరిజం ప్రాజెక్టుల ప్రమోషన్, టెంపుల్ సర్క్యూట్స్ టూరిజం, యాంటీ డ్రగ్స్ స్ట్రాటజీ అమలు వంటివి ఉన్నాయి. వీటిపై నిరంతరం సమీక్ష చేస్తూ పనులను పరిగెత్తించేందుకు చర్యలు తీసుకుంటారు. సిఎం నేరుగా స్పీడ్ పరిధిలోని పనులను సమీక్షించడం ద్వారా త్వరగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తారు.

## మొబైల్ యాప్‌తో...
# రుణమాఫీ సమస్యల పరిష్కారం

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

**హైదరాబాద్ ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** రైతు రుణమాఫీ చేయడంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను అందుబాటు లోకి తీసుకొచ్చినట్లు తుమ్మల వెల్లడిరచారు. ఈ మేరకు రుణమాఫీ పథకం-2024పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చేపట్టిన చర్యలను మంత్రి తుమ్మల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.2 లక్షలలోపు కుటుంబ నిర్ధారణ లేని 4,24,873 ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా కొత్త యాప్ తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయాధి కారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లిగాని లేదా రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు స్వీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వివరాలు తప్పుగా నమోదైన 1,44,545 ఖాతాలకు సంబంధించి ఇప్పటికే 41,322అకౌంట్లు సరి చేసినట్లు మంత్రి వెల్లడిరచారు. వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాదారుల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసే మొత్తాలను అన్నదాతలకు అందేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రెన్యువల్ అయిన ఖాతాలకు సొమ్మును తిరిగి చెల్లించేలా, మాఫీ అయిన అకౌంట్లకు సంబంధించి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల సూచించారు.

## హత్యాచార నిందితుడికి
# జ్యుడీషియల్ కస్టడీ

**కోల్‌కతా ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** వైద్య విద్యార్థినిపై హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సీబీఐ కస్టడీ ముగియడంతో అధికారులు నిందితుడిని భారీ భద్రత మధ్య సీల్దా సివిల్ అండ్ క్రిమినల్ కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం సంజయ్‌రాయ్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో పోలీసులు అతడిని జైలుకు తరలించనున్నారు. అలాగే, సంజయ్ రాయ్‌కు పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది.పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో ఇటీవల వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆమెపై జరిగిన ఈ దారుణం, ఆస్పత్రిపై దాడి ఘటనల నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వం తీరుపైనా విమర్శలు వచ్చాయి. మరోవైపు, ఈ దారుణం జరిగిన రోజు డ్యూటీలో ఉన్న ఆర్జీ కర్ ఆస్పత్రి, వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురు వైద్యులను సీబీఐ విచారించింది. ఈ విచారణలో సందీప్ ఘోష్ పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆయనకు లై%-%డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు సీబీఐకి కోర్టు అనుమతి మంజూరు చేసింది.

# నేపాల్‌లో 14 మంది భారతీయ పర్యాటకుల మృతి

**మొదటి పేజీ తరువాయి...**

గుర్తించినట్లు స్థానిక వీరిడియా కథనాలు వెల్లడిరచాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోనూ నేపాల్ లో ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.



## టీ ఫైబర్‌కు...
# 1779 కోట్ల వడ్డీ లేని రుణం

**న్యూఢిల్లీ ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** టీ ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమని కేంద్ర మంత్రికి వివరించారు. 65 వేల ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రావిరీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సేవలు అందించడం టీ ఫైబర్ లక్ష్యమని చెప్పారు. టీ ఫైబర్ అమలుకుగానూ జాతీయ ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ (ఎన్‌ఎఫ్‌ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎఫ్‌ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి తెలంగాణ గవర్నమెంట్ పంపించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ ఫైబర్ కు వర్తింపజేయాలన్నారు. అదే విధంగా.. టీ ఫైబర్ ఇంప్లిమెంట్‌కు రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా జ్యోతిరాదిత్యా సింధియాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

## డెమోక్రటిక్ అభ్యర్థిగా...
# కమలా హ్యారిస్ నామినేషన్

### తన తల్లి దీవెనలు పైనుంచి ఉన్నాయని వ్యాఖ్య

**చికాగో ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ నామినేషన్ స్వీకరించారు. చికాగోలో జరిగిన డీఎన్సీ వీరటింగ్‌లో ఆమె నామినేషన్ ఆమోదించారు. డెమోక్రటిక్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా నామినేషన్ స్వీకరించిన రెండో మహిళగా కమలా హ్యారిస్ నిలిచారు. కన్వెన్షన్‌లో హ్యారిస్ మాట్లాడుతూ తన తల్లి శ్యామలా గోపాలన్‌ను గుర్తు చేసుకున్నారు. ప్రతి రోజూ తన తల్లిని మిస్ అవుతున్నట్లు ఆమె చెప్పారు. గత కొన్నాళ్లుగా తాను వెళ్తున్న దారి అసాధారణ మైందన్నారు. కానీ ఇలాంటి జర్నీలు కొత్తేవీరీ కాదన్నారు. తన తల్లి పైనుంచి చూస్తుంటుందని, ఆమె సంతోషంతో దీవిస్తుందని ఆశిస్తున్నట్లు హ్యారిస్ తెలిపారు. 19 ఏళ్ల వయసులో తన తల్లి దేశం దాటి వచ్చినట్లు గుర్తు చేశారు. బ్రెస్ట్ క్యాన్సర్ సైంటిస్టుగా కెరీర్ కోసం తన తల్లి ఇండియా నుంచి కాలిఫోర్నియా వచ్చినట్లు కమలా హ్యారిస్ వెల్లడిరచారు. తన తల్లే తనను పెంచినట్లు ఆమె చెప్పారు. స్వంత ఇల్లు కొనడానికి ముందు ఈస్ట్ బేలో ఓ చిన్న అపార్ట్‌మెంట్‌లో కిరాయికి ఉండేవాళ్లమని తెలిపారు. ఫ్లాట్‌ల్యాండ్స్ వద్ద ఉన్న తమ ఇంటి చుట్టూ ఫైర్‌ఫైటర్లు, నర్సులు, కన్‌స్ట్రక్షన్ వర్కర్లు కలగొలుపుగా ఉండేవారన్నారు. 19 ఏళ్ల వయసులో శ్యామలా గోపాలన్ ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లారు.

# హీరో రవితేజకు గాయం

**మొదటి పేజీ తరువాయి...**

కావడంతో యశోద ఆసుపత్రిలో రవితేజకు శస్త్ర చికిత్స చేయించినట్లుగా తెలుస్తోంది. దీంతో ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని రవితేజకు వైద్యులు సూచించారు. ఇక రవితేజకు శస్త్ర చికిత్స జరిగిందని ఆయనకు ఆపరేషన్ జరిగిందంటూ రవితేజ పిఆర్ టీం వెల్లడిరచింది. రవితేజ ఇటీవల 75వ సినిమా షూటింగ్ లో పాల్గొంటున్న సమయంలో ఆయన కుడి చేతి కండరాలకు ప్రమాదం జరిగిందని వెల్లడిరచారు. అయితే గాయం ఉన్నప్పటికీ నిర్మాతల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని షూట్ కొనసాగించాడని, అయితే దురదృష్టవశాత్తు ఆ గాయం మరింత ముదిరిందని చెప్పుకొచ్చారు. డాక్టర్లను సంప్రదిస్తే శస్త్ర చికిత్స చేయాల్సిందేనని చెప్పడంతో చివరికి చేయించుకున్నారని పూర్తిగా కోల్పోవడానికి ఆరు వారాల బెడ్ రెస్ట్ అవసరమవుతుందని వైద్యులు సూచించినట్లు పిఆర్ టీం వెల్లడిరచింది. ఇక రవితేజ ఇటీవల మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. హరీష్ శంకర్ డైరెక్షన్లో తెరకెక్కిన ఈ సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా నటించింది. పీపుల్ వీరిడియా ఫ్యాక్టరీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చింది.

# బృందావన్ క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే




**నారాయణఖేడ్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఆక్సిజన్ పార్కులో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కృప మహిళా సంఘం ఆధ్వర్యంలో బృందావన్ క్యాంటీన్ ఆక్సిజన్ పార్కులో ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు రామకృష్ణ, నర్సింలు హనుమండ్లు, సయ్యద్, వివేకానంద శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు సుధా రెడ్డి భరోసా

## గంగపల్లి భాస్కర్, భాను ప్రకాష్ రెడ్డి మన మధ్య లేకపోవడం బాధాకరం



**చంద్రగిరి, ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** చంద్రగిరి మండలం చంద్రగిరిలోని టిడిపి నాయకులు గంగపల్లి భాస్కర్,భాను ప్రకాశ్ రెడ్డి(బన్నీ)రోడ్డు ప్రమాదంలో మృతి చెంది రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి వారి నివాసానికి చేరుకొని చిత్రపటాలకు పూలమాలవేసి,పుష్పాంజలి ఘటించి,నివాళు లర్పించారు. పార్టీకి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పులివర్తి నాని గెలుపు కోసం వారి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. మన మధ్య వారు లేకపోవడం ఎంతో బాధాకరమని పులివర్తి సుధా రెడ్డి అన్నారు. రెండు సంవత్సరాలలో చాలా సందర్భాలలో భాస్కర్, బన్నీ లను పులివర్తి నాని తలుచుకుంటూ ఉండేవారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడుతూ నేనున్నానని సుధా రెడ్డి భరోసా ఇచ్చారు.

# మాన్ దొడ్డి లో రక్త పరీక్షలు



**గద్వాల, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యంలో రాజోలి మండల పరిధిలోని మాన్ దొడ్డి గ్రామంలో గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి పరీక్షలు నిర్వహించారు. గద్వాల్ జిల్లా నుండి వచ్చిన ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రజల నుంచి రక్త నమూనాలను సేకరించి హెపటైటిస్ బి హెపటైటిస్ సి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజు,రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ అధికారి జయప్రకాశ్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ లు ధన లక్ష్మి, చాంద్ పాషా, శివశంకర్, బీచుపల్లి, రాజేశ్వర్ రావు, ఏ ఎన్ ఎం లు సుజాత, కిష్ట మ్మ, అంగన్ వాడి సూపర్ వైజర్ పుష్పలత, ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాట్రావులపల్లి చెరువుల పూడికతీత తీయించండి

## ఫిషర్మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ దోమ పిడికి గ్రామసభలో తీర్మానం



**గోకవరం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ ఆర్ జి ఎస్ గ్రామ సభలు శుక్రవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి దోమ పిడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాట్రావులపల్లి ఫిషర్మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ కి సంబంధించిన లీజుకు తీసుకున్న నాలుగు చెరువులలో ఊర చెరువు, తమ్మయ్య కోనేరు, చోడి చెరువు, కండి కాలువ పూడికతీత తీయించాలని గ్రామసభ అధికారి దోమ పిడికి తీర్మానం కాపీని అందజేసిన కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కాకరపల్లి కామేష్ పాలకవర్గం సభ్యులు.

# గ్రామ స్వరాజ్యం సాధికారిత దిశగా ప్రభుత్వం అడుగులు


## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో గ్రామ సభలు నిర్వహించారు. అదేవిధంగా కె.వడ్డేపల్లి పంచాయతీలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గ్రామసభకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సమావేశంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, పాకాల ఎంపీడీఓ ప్రభాకర్, జిల్లా పంచాయతీరాజ్ అధికారి సుశీల, పిడి, వివిధ శాఖల అధికారులు, మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడు, కార్యదర్శి పల్గున కుమార్, మాజీ ఎంపీపీ చాముండేశ్వరి, మహేష్ కుమార్, సర్పంచ్ వరలక్ష్మి, తాసిల్దార్ నిత్యానందబాబు,ఈ.ఓ.పి.ఆర్.డి మాలతి, పాల్గొన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా ప్రత్యేక చట్టం ద్వారా అమలవుతున్న పథకమని,గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పంచాయతీలలో గ్రామసభలు, వీటి పరిధిలోని అన్ని సమస్యలకు పరిష్కారానికి తీర్మానం,పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది అని అన్నారు. గ్రామసభ ఆమోదించిన పనులన్నీ చేపట్టడం జరుగుతుందని,కొత్తగా ఏవైనా పనులు ప్రతిపాదిస్తే వాటిని తదుపరి గ్రామసభలో ఆమోదించి చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డిలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో ఎన్నడు లేని విధంగా పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రమంతటా ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించారు.గ్రామ సభ ముఖ్య ఉద్దేశం పంచాయతీలోని అందరి సలహాలు సూచనలతో పంచాయితీ అభివృద్ధి జరగాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తెలిపినట్లు అన్నారు.ఉపాధి హామీ పథకం లక్ష్యాలు గ్రామసభలో వివరిస్తూ,గ్రామాల్లో పనులు కోరేవారు దరఖాస్తు చేసిన 15 రోజుల్లో పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి కనీసం100 రోజులు పని కల్పించాలని లక్ష్యం అన్నారు.ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్,తాగునీటి కొళాయి,టాయిలెట్ సౌకర్యం,ఎల్పిజి గ్యాస్ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా,డ్రైనేజీ,వీధి దీపాల ఏర్పాటు,సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్,గ్రామాలకు లింక్ రోడ్లు,గ్రామంలో సిసి రోడ్లు నిర్మించడం ప్రధాన లక్ష్యం అన్నారు.ఉపాధి హామీ పనులు సోషల్ ఆడిట్ చేయడం జరుగు తుందన్నారు.గ్రామ పంచాయతీలో నమోదు చేసుకున్న ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో వందరోజుల వేతన ఉపాధి కల్పిస్తుందని, స్త్రీ,పురుషులకు సమాన వేతనం కల్పిస్తూ,పనిచేసిన వారికి 15 రోజుల లోపలే వేతనాలు చెల్లిస్తారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ అనుబంధ పనులు,నీటి సంరక్షణ పనులు,మౌలిక సదుపాయాల కల్పన పనులు,వ్యక్తిగత పనులు చేసుకోవచ్చని తెలిపారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే పంచాయతీ రాజ్ వ్యవస్థలో గ్రామ పంచాయతీలు అత్యంత కీలకమని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికలు తయారుచేసి వాటిని అమలు పరిచినప్పుడే గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.దీనికి గ్రామ సభ నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంగా బాబు రెడ్డి,మందలపు వెంకటేష్ బాబు,ఈశ్వర్ చౌదరి, బాలాజీ, మాజీ సర్పంచ్ సుశీల, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాములు పందికొక్కులు.. ఇళ్లల్లోకి జొరబడు తున్నాయి

## అడవులను తలిపిస్తున్న ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాలు



**అల్వాల్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** నివాస గృహాల మధ్యలో ఓపెన్ ప్లాట్స్, అందులో చెట్లు చెత్త తో పాములు పందికొక్కులు స్వైర విహారం చేస్తున్నాయి. సమీప నివాసులు వాటితో భయానికి లోనై ఇబ్బందులకు గురి,అంతే గాక ఖాలిగా ఉందని కొందరు నివాసులు చెత్తను వేస్తూ డంపు యార్డుగా మార్చారు. తద్వారా ఈ వర్షాలకు చెత్త మురిగి కంపు కొడుతూ ఈగల, దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారి చుట్టు పక్కల ఉన్న ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు జ్వరాలు రోగాల బారిన పడుతున్నారు. సదరు విషయాన్ని మహానగర పాలిక అల్వాల్ సర్కిల్ వారికి ఎన్ని మార్లు విన్న వించుకున్నా చర్యలు ఫలితం శూన్యం. జి.హెచ్.యం. సి.కమిషనర్ ఆమ్రపాలి అడవులను తలపించే ఖాలి స్తలాను శుభ్రం చేయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అలా చేయని వారి స్థల యాజమానులపై చర్యలు ఉంటాయని హెచ్చరించినా క్షేత్ర స్థాయిలో మాత్రం వారి ఆదేశాలు అమలైన దాఖలాలు శూన్యం.నిత్యం పాములు నివాస గృహాల్లో కి,నడుస్తున్న రోడ్ల పై కి రావడంతో భయం భయంగా ఎప్పుడు యే పాము కరుస్తుందో,దోమలతో వివిధ రకాల జ్వరాలు సోకి ఇబ్బంధులకు గురి అవుతున్నారు.ప్రజా పాలన అంటున్న అధికారులు ప్రజారోగ్యంను కాపాడాల్సిన భాధ్యతగా గుర్తించి పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ గురించి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశలో సర్కార్ సంభందిత అధికారుల స్పందించి భాధ్యుల పై చర్యల ద్వారా స్థానిక ప్రజలకు స్వచ్ఛ పరిసరాలు పరిశుభ్ర వాతావరణం కల్పించాలని స్థానికులు కోరారు.

# నేడు హబ్సిగూడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**హబ్సిగూడ, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** హబ్సిగూడ సెక్షన్ పరిధిలో ఈనెల 24 వ తేదీ శనివారం శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా 11 కెవి ఐ ఎస్ ఐ ఫీడర్ పరిధిలో సీట్ నెంబర్- 8 సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏ.ఏ.ఈ.ఎన్. రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో జిఎస్ఎన్ కాలనీ జి జి కాలనీ వివి నగర్, రవీంద్ర నగర్ కాలనీ రోడ్ నెంబర్ 6 నుండి 27 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. 11 కెవి గ్రీన్ హిల్స్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో గ్రీన్ హిల్స్ కాలనీ, బృందావన్ కాలనీ, స్నేహ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11 కెవి హెచ్ఎంటి ఫీడర్ ఎన్ జి ఆర్ ఐ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12:30 గంటల నుండి 1. 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో హైకోర్టు కాలనీ, బ్యాంకు కాలనీ, బాపూజీ నగర్, హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ 1 నుండి 12 వరకు, సరస్వతి నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏ.ఏ.ఈ. ఎన్. రామిరెడ్డి విజప్తి చేశారు.

# భక్తులకు కనక దుర్గమ్మ వారి తీర్థ ప్రసాదాలు



## విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల

**గోకవరం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** గత కొన్నేళ్ళుగా ప్రతి శుక్రవారం స్థానిక దేవి చౌక్ శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో 50 కేజీల పులిహోర, డ్రైవర్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం అలాగే గాదెలపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో పులిహోర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం భక్తులకు వితరణ చేస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామాల భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం ఈ కార్యక్రమాలు జరుపుతూనే ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డా వల్లూరి జగన్నాధ రావు శర్మ, దేవి చౌక్ సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర బ్యాంక్ చౌరస్తాలో.. పొంగి పొర్లుతున్న మురుగు నీరు



**బాగ్ అంబర్ పేట్, ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని ఆంధ్ర బ్యాంక్ చౌరస్తాలో గత వారం రోజులుగా డ్రైనేజీ పొంగి పొర్లి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్న జలమండలి అడిక్ మెట్ సెక్షన్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో డ్రైనేజీ పొంగిపొర్లుతూ భారీగా మురుగు నీరు రోడ్డుపై ఏరులై ప్రవహిస్తూ వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకపక్క భారీ వర్షాలు, మరోపక్క డ్రైనేజీ మురుగు, దుర్గంధంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా మురుగు నుంచి వెలువడుతున్న దుర్గంధంతో తాము ముక్కు మూసుకుని అటు గుండా వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని, దుర్గంధంతో ఇండ్లలో ఉండలేక పోతున్నామని వారు వాపోతున్నారు. ఈ విషయమై జలమండలి అడిక్ మెట్ సెక్షన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని స్థానికులు తెలిపారు. నాలుగు రోజుల క్రితం జలమండలి సిబ్బంది ఎయిర్ టెక్ మిషన్ ను తీసుకువచ్చి డ్రైనేజీకి మరమ్మతులు చేసిన ఫలితం లేకుండా పోయిందని వారు ఆరోపించారు. దీంతో డ్రైనేజీ పొంగిపొర్లుతున్న ప్రాంతంలో మ్యాన్ హోల్ మూత కింద సిబ్బంది రెండు కర్రలు పెట్టి వెళ్లిపోయారని వారు గుర్తు చేశారు. అప్పటినుండి పరిస్థితి యధావిధి గానే ఉందని, మురుగు సమస్య తమను ముప్పు తిప్పలు పెడుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు స్పందించి ఆంధ్ర బ్యాంక్ చౌరస్తాలో మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# నూతన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం

## ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్




**తాండూరు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు నూతనంగా ఆరు మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. వారు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించడంతో వారికి ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా ఉపాధ్యాయ బృంద నూతన ఉపాధ్యాయులకు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గత 14 సంవత్సరాల నుండి జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ హామీద్ బదిలీపై వెళ్లడంతో వారికి ఘనంగా వీడుకోలు పలికారు. వారికి సైతం పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# 'హైదరాబాద్ కనెక్ట్' నిర్వహించిన పేఓనీర్



**హైదరాబాద్, ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** ప్రపంచంలోని చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలు(ఎస్ఎంబీలు) లావాదేవీలు నడపడానికి, వ్యాపారం చేయడానికి, అంతర్జాతీయంగా ఎదిగేందుకు సాయపడుతున్న ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీ పేఓనీర్ తన ఐదో పేఓనీర్ వీఐపీ కనెక్ట్‌ను శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహించినట్లు పేఓనీర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ సిసోదియా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి 'గోయింగ్ గ్లోబల్-బిల్డింగ్ ఎ క్రాస్-బోర్డర్ పవర్ హౌస్' అని పేరు పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 60 మంది వాణిజ్యవేత్తలు, వ్యవస్థాపకులు, ఐటీ, ఎకౌంటింగ్ అండ్ బుక్ కీపింగ్, వెబ్, యాప్ డెవలప్‌మెంట్, గేమింగ్, ప్రోగ్రామింగ్ అండ్ టెక్నికల్ సపోర్ట్, కన్సల్టింగ్ అండ్ మేనేజ్ మెంట్, డిజిటల్ మార్కెటింగ్, సేల్స్ లాంటి ఎస్ఎంబీలలోని వివిధ విభాగాలకు చెందిన విధాన నిర్ణేతలు పలువురు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్



**మేడిపల్లి, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** రుణమాఫీపై రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘట్కేసర్ మున్సిపాలిటీలోని రైతు సహకార సంఘం బ్యాంక్ ఎదురుగా రైతులతో కలిసి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, ఘట్కేసర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, రైతు సహకార సంఘం డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ రైతు సహకార సంఘం చైర్మన్ దొంకెని బిక్షపతి గౌడ్, జావీద్ ఖాన్, వరికల శ్రీనివాస్, కిరణ్ నాయక్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు,వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జెట్ట కిషోర్



**ఉప్పల్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా జెట్ట కిషోర్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెట్ట కిషోర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్, మాజీ అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు సుక్క కిరణ్, చింతల నరసింహా రెడ్డి, అలెగ్జాండర్, గొరిగే ఐలేష్, శ్రీనివాస్ చారి, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బూత్కూరి రాము, బోరంపేట రాము, ఆనంద్, అనిల్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చల్లాకు జన సమితి నేతల సత్కారం



**హైదరాబాద్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి ని తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ ప్రజా పాలనలో కష్టపడ్డ నాయకులకు సరైన గుర్తింపు లభించిందని అన్నారు. చల్లా నరసింహారెడ్డి చైర్మన్ గా ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు. చల్ల నరసింహారెడ్డి ని కలిసి అభినందించిన వారిలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, ఉపాధ్యక్షులు ఈ జైపాల్ రెడ్డి, ఎం లక్ష్మణ్, కోశాధికారి సురేష్ కుమార్, లీగల్ సెల్ కన్వీనర్ సయ్యద్ ఇస్మాయిల్, అడిగిమెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, మీడియా ఇంచార్జ్ కెవి, నాయకులు నటరాజ్, శ్రీకాంత్


## డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు

### హాజరైన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నియంత్రణ అవగాహన సదస్సులో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమాజంలో చాలా మంది డ్రగ్స్ కు బానిసలై తన జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుని ప్రయత్నం చేస్తుందని, ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లచెరువు అభివృద్ధికి నిధులు మంజూరు



**ఉప్పల్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ అభివృద్ధికి మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధి, పరిరక్షణకు ఆరు కోట్ల నిధులు త్వరలోనే మంజూరు కానున్నాయి. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం భారీగా నిధులు కేటాయిస్తునందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే నల్ల చెరువులో గుర్రపుడెక్క తొలగింపు, రిటైనింగ్ వాల్ నిర్మాణం, సుందరికరణ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు పనులు చేపట్టనున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని పరమేశ్వర్ రెడ్డి కోరారు.

## సీపీఎస్ ను రద్దు చేయాలి



**లోకేశ్వరం, ఆగష్టు 23 (నిఘా న్యూస్):** ఉద్యోగ ఉపాధ్యాయులకు గుది బండగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే. గౌతమ్ అన్నారు. తెలంగాణ స్టేట్ సెంట్రల్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం లోకేశ్వరం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సీపీస్ కి వ్యతిరేకంగా భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీపీస్ కి సంబంధించిన జీఓ ఎంఎస్ నంబర్ 28 ప్రతులను దహనం చేస్తూ నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వెంకటేశ్వర్లు, విఠల్, ప్రమీల, శ్రీనివాస్, నవీన్, చిన్నయ్య, మహేందర్, సాయినాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పరిపాలన చరిత్రలో సువర్ణధ్యాయం

- గ్రామసభలో ఊరు కోసం, మార్పు కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలి
- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**కోరుకొండ, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి. ఈ సభను ఉద్దేశించి స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కొత్తగా ప్రవేశపెట్టిన కార్యక్రమాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని, సంబంధిత విషయాలు క్లుప్తంగా ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని ఈ గ్రామ సభ ద్వారా కొత్త పనులను, కొంత రోడ్లు సిసి రోడ్లు డ్రైన్లు చెరువులు అధినికరణ, కాలవల మరమ్మత్తులు పంట కాలువల మరమ్మత్తులు మంచినీటి సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అలానే రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న విప్లవాత్మకమైన మార్పులు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నిర్వీర్యం అయిపోయిందని దాన్ని సరి చేసే బాధ్యత పాలకులు, అధికారులతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పిలుపునిచ్చారు. టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ మన పరిపాలన మన గ్రామ స్వరాజ్యం దిశగా ప్రజలందరూ భాగస్వామ్యం అవుతూ, ఈ విధంగా ముందుకు వెళితే ప్రతి పంచాయతీ అభివృద్ధి పథంలో ఖచ్చితంగా ముందుకు వెళుతుందని ఈ సభలో ఆశాభావం వ్యక్తం చేస్తూ రైతులు ఎవరైనా ఈ ఉపాధి హామీ ద్వారా పనులు చేయించుకోవాలంటే, ఈ గ్రామ సభ ద్వారా అప్లై చేసుకోవచ్చని ఇలానే రాష్ట్రం అంతా గ్రామసభలు ఇదే రోజు జరగడం చాలా సంతోషం అని, ఖచ్చితంగా రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు ఉంటాయని సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన, టిడిపి, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు. రఘుదేవపురం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఔషధ మొక్కలపై విద్యార్థులకు అవగాహన



**గోకవరం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** ఆధునిక ఆచరణలో సాంప్రదాయ మూలికల కొత్త విధానాలు గురించి మొదటి రోజు ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు అధ్యక్షతన ఔషధ మొక్కల ఉపయోగాల వర్క్ షాప్ లో ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కనకరాజు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఔషధ మొక్కల ఉపయోగాలను ఆదర్శ విద్యార్థిని విద్యార్థులు చిత్ర ప్రదర్శన ద్వారా గోకవరం మండలంలో గల ఇంటర్మీడియట్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొక్కల ఆవశ్యకతను గూర్చి వివరించారు. అజీర్ణం కోసం ఉపయోగించే మొక్కలు ఉబ్బసం కోసం ఉపయోగించే మొక్కలు కడుపులో పుండ్లు కోసం ఉపయోగించే మొక్కలు, అధిక ఖన ఉత్పత్తిని నిర్మూలించే మొక్కలు, వీర్యకణ ఉత్పత్తి కోసం ఉపయోగించే మొక్కలు, అధిక రక్తపోటుకు ఉపయోగించే మొక్కలు, రుతుక్రమ సమస్యల కోసం ఉపయోగించే మొక్కలు, జ్వరం కోసం ఉపయోగించే మొక్కలు, ఆకలి పెరుగుదల కోసం మొక్కలు, మధుమేహం కోసం ఉపయోగించే మొక్కలు, మస్తిష్క ఉత్తేజితం కోసం ఉపయోగించే మొక్కలు, కీళ్ల నొప్పుల కోసం ఉపయోగించే మొక్కలు, కామ ప్రేరకాల కోసం ఉపయోగించే మొక్కలు, అవటు గ్రంధి సమస్యలు కోసం ఉపయోగించే మొక్కలు, అతి చిన్న సూక్ష్మ క్రిముల సమస్యల నిర్మూలన సంబంధించిన మొక్కలు, గో విశిష్టత, గో ఆధారిత ఉత్పత్తులు వీటిని చిత్ర ప్రదర్శన ద్వారా వివరించడం జరిగిందని అధ్యాకులు ప్రేమ్ కుమార్, దీపిక చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ప్రాచీన కాలంలో ఎటువంటి ఔషధాలు వాడుతున్నారు. వాటిని ఆధునిక కాలానికి అనుగుణంగా మార్చి నేటి తరానికి ఎలా ఉపయోగించు కోవాలనే అంశంపై విద్యార్థులకు చిత్ర ప్రదర్శన ద్వారా తెలిపారు. ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు మాట్లాడుతూ ఔషధ మొక్కలను మందులుగా తయారుచేసి క్రయవిక్రయాలకు అనుమతులు ఎలా పొందాలో తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ సుజిని మాట్లాడుతూ మన ఇంటి పక్కల ఉన్న మొక్కలతో చిన్న చిన్న రోగాలను ప్రకృతి సిద్ధంగా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా తయారు చేసుకోవచ్చని తెలియజేశారు. కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ను తిలకించుటకు గోకవరం మండలంలో గల జూనియర్ కాలేజ్, 10వ తరగతి విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కామేష్ గణేష్ వలస రెడ్డి డాక్టర్ పైడిరాజు, విజయ్ కుమార్, సంకీర్తన భార్గవి, దీప్తి, రామలక్ష్మి స్వర్ణ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి, ఆగష్టు 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ సెక్షన్‌లో ఫీడర్ నిర్వహణ, కొత్త సర్వీసుల పనులు, కొత్త 33 కెవి లైన్ పనుల కారణంగా కారణంగా శనివారం పీర్జాడిగూడ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏ ఈ ఆర్ సత్యనారాయణ రెడ్డి రెడ్డి తెలిపారు. 11కెవి ఆర్టీసీ ఫీడర్ పీర్జాద్‌గూడ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కెవి చెన్నారెడ్డి తోట ఫీడర్ డిపో మరియు 11కెవి ప్రతాప్ సింగారం డొమెస్టిక్ ఫీడర్, 11 కెవి కాచవాణి సింగారం ఫీడర్, ప్రతాప్ నుండి వెలువడే విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. 11కెవి ఆర్టీసీ డిపో ఫీడర్ సమయం ఉదయం 10: 30 గంటల నుండి 11:00 గంటల వరకు ప్రభావిత ప్రాంతాలు తాజమహల్ కాలనీ, శ్రీ హరి హరా ఎస్టేట్స్, శ్రీరామ నగర్ కాలనీ, ఆర్టీసీ డిపో, ఆర్టీసీ వర్క్‌షాప్, న్యూ సాయి నగర్, సాయి,అన్నపూర్ణ కాలనీ, కెనరా నగర్ వరకు 11కెవి చెన్నా రెడ్డి తోట ఫీడర్ సమయం ఉదయం 11:00 గంటల నుండి 11:30 గంటల వరకు ప్రభావిత ప్రాంతాలు, చెన్నారెడ్డి తోట కాలనీ, రామ్ చందర్ సింగ్ కాలనీ, మానస నగర్, హరి హర సౌఖ్య, మల్లికార్జున నగర్, రాఘవేంద్ర నగర్, అరోరా కళాశాల ప్రాంతం, బోడుప్పల్ ప్రధాన రహదారి ప్రాంతం, 11 కెవి ప్రతాప్ సింగారం ఫీడర్ నుండి వెలువడే కారణంగా శనివారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు ప్రభావిత ప్రాంతాలు ప్రతాప్ సింగారం, 11కెవి కాచవాణి సింగారం నుండి కొత్త ఫీడర్ నుండి 33కేవీ కొత్త లైన్ పనులు కారణంగా ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 03:30 గంటల వరకు కింది ఫీడర్‌లు, ఏరియాలు ప్రభావం చూపుతాయి ముత్తువెల్‌గూడ, హిల్స్ వ్యూ కాలనీ, డ్రీమ్ హోమ్స్ కాలనీ, శ్రీదా హోమ్స్, దేవిశ్రీ హోమ్స్, మహేశ్వరి కాలనీ,కాచవాణి సింగారం, ఆర్టీసీ కాలనీ, బృందావన్ కాలనీ, క్రాంతిదీపా కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పందలపాకలో.. జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుక






**బిక్కవోలు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షులుగా పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు టీ జయ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్పేస్ డే ను నిర్వహించారు. విద్యార్థులకు అంతరిక్ష యానంలో భారత దేశం సాధించిన వివిధ విజయాలను విద్యార్థులకు తెలియజేశారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ద్వారా ప్రయోగించిన వివిధ లాంచింగ్ వెహికల్స్ గురించి వివరంగా తెలియజేశారు. ప్రపంచ దేశాలకు భారతదేశం ఈ అంతరిక్ష పరిశోధనలలో అగ్రగామిగా ఉందని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి తెలిపారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తం చేసిన పలు సైంటిస్టులను వారి సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేశారు. భారతదేశం నుండి ప్రయోగించిన వివిధ లాంచింగ్ వెహికల్స్ నమూనాలను విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా జయ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి ఇటువంటి ప్రయోగాలు విజ్ఞాన విశేషాలను వివరించడం వల్ల వారు ఉన్నత మైనటువంటి సైంటిస్టులుగా తయారు కావడానికి అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రీ వీర్రెడ్డి ఉపాధ్యాయులు నాగబాబు శ్యామ్ శ్రీనివాసులు రెడ్డి సూర్యచంద్రరావు బ్రహ్మ రెడ్డి నాగదేవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** విద్యార్థులకు ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసాన్ని నింపాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. యంగ్ ఆరేటర్ క్లబ్స్ ద్వారా విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను బయటకు తీసి స్టేజ్ ఫీయర్ ను పోగొట్టేలా ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేలా ప్రోత్సహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో రూపొందించనున్న యంగ్ ఆరేటర్ క్లబ్స్ నిర్వహణపై స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాలలో కొనసాగుతున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ గరిమ నరులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మమేకమై శిక్షణలో నేర్చుకున్న అంశాలు, కృత్యాలను తరగతి గదుల్లో అమలు పరచాలని, ఆంగ్ల మాధ్యమం కేవలం పాఠశాల బోర్డుల్లో (నామఫలకాల్లో) పరిమితం కాకూడదని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలోని ప్రతి విద్యార్థి మార్కులతో సంబంధం లేకుండా ఆంగ్లంలో మాట్లాడగలగడమే మన పనితీరుకు ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



**పెబ్బేరు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ పంచాయతీలో ఫ్రైడే డ్రైడే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎం శివకుమారి ఆశా వర్కర్స్ అలివేల,వరలక్ష్మి ప్రజలను ఉద్దేశించి మీరు మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం తప్పనిసరిగా పారిశుధ్య కార్యక్రమం, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా దోమలు, ఈగలు తదితర క్రిమి కీటకాలను దూరం చేయాలని సూచనలు చేశారు. ఇప్పుడు వర్షాకాలం కాలంగా తీవ్రమైన వ్యాధులు రోగాలు వచ్చే కాలం కాబట్టి మనం శుభ్రంగా ఉండటమే కాకుండా, మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకుంటూ డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, కలరా లాంటి రోగాలు రాకుండా ఉండాలి అంటే పరిసరాల పారిశుధ్య పరిశుభ్రత ముఖ్యం అని తెలిపారు.

## ఇంటింటికి వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన ముద్దసాని



**వలిగొండ, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి తన సొంత నిధులతో వారి తండ్రి శైలేష్ రెడ్డి జ్ఞాపకార్థం సుమారు 400 వాటర్ క్యానులు ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ బిక్షపతి,సింగిల్ విండో వైస్ చైర్మన్ జడిగే బిక్షపతి, మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఉప సర్పంచ్ నరసింహ, మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి, మాజీ వార్డు సభ్యులు సత్యారాములు, కిరణ్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ చేరుకున్న మాజీ సీఎం



**విశాఖపట్నం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. గన్నవరం నుండి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న వైఎస్ జగన్. అచ్యుతాపురం ఘటనలో గాయాలై మరణించిన కుటుంబాలను పరామర్శించేందుకు రోడ్డు మార్గాన అనకాపల్లి బయలుదేరి వెళ్లారు. విశాఖ చేరుకున్న ఆయనకు వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.

## విద్యుత్ వాహనాలతో పర్యావరణానికి మేలు



**విశాఖపట్నం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** విద్యుత్ వాహనాలతో పర్యావరణానికి మేలు జరుగుతుందని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. పంజాబ్ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ షోరూమ్ నుశుక్రవారం ప్రారంభించారు. మార్కెట్లో అతి తక్కువ ధరకే ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తే కాలుష్య నివారణ పూర్తి స్థాయిలో అదుపు చేయవచ్చునని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో తాతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణానికి చెందిన వేముల లక్ష్మయ్య చిన్న కుమారుడు వేముల నరేష్ (రైల్వే పోలీస్ కానిస్టేబుల్) కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. వేముల నరేష్ దశదినకర్మ సందర్భంగా చిన్ననాటి మిత్రులు 2004 -2005 బ్యాచ్ కు చెందిన మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా లక్ష ఎనిమిది వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కునపూరి శ్రీశైలం బసోజు బాలా చారి రచ్చ ఆనంద్ బొడిగె రాజు మిర్యాల అశోక్ మాల్గ కృష్ణ, పాండు బొడిగె లింగస్వామి కిరణ్, ఉపేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

*-వలిగొండ, ఆగస్టు 23 (నిఘా న్యూస్):*

## అమ్మవారికి వెండి వీణ బహుకరణ



**బాసర, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** మండలం గద్చుందా గ్రామానికి చెందిన కవిత-నాగేందర్ రావు దంపతులు చదువుల తల్లి కొలువుదీరిన బాసర అమ్మవారికి శుక్రవారం వెండి వీణను ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ చేతుల మీదుగా అందజేశారు. సుమారు అరకిలో ఉన్న వెండి వీణను హుండీలో వేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు అమ్మవారి హారతి, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రాజమండ్రి నుండి హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు




**కోరుకొండ, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్రామ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం హెలి క్యాప్టర్ ద్వారా రాజమండ్రి విమానాశ్రయం చేరుకొన్నారు. అనంతరం అక్కడ నుంచి చాపర్ లో హైదరాబాద్ బయలుదేరి వెళ్లడం జరిగింది. మధురపూడి విమానాశ్రయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అధికారులు ప్రజా ప్రతినిధులు వీడ్కోలు పలకడం జరిగింది. ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, ఎమ్మెల్యే లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి వాసు, నాయకులు బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు ఉన్నారు.

## బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

### నర్వ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ నర్వ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాది దారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని, విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలున్న నేరుగా నన్ను సంప్రదించవచ్చని ఎస్పి సూచించారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ అధికారి మహిళా కానిస్టేబుల్ దేవీతో మాట్లాడుతూ ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కి ఎలాంటి ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారని, ఆన్లైన్లో నమోదు చేసే విధానం గురించి అడిగి తెలుసుకుని పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుకు రిసిప్ట్ తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి



**కాప్రా, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ సాకేత్ లోని అనీష్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఇలాంటి జాబ్ మేళా లు మరెన్నో ఏర్పాటు చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి బండారి అఖిల్ రెడ్డి, మహేష్ గౌడ్, రహీం, కాలేజ్ యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరి ఉపాధ్యాయులు తిరిగి రావాలి



**తాండూరు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని మంతన్ గౌడ్ తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత ఐదు సంవత్సరాల క్రితం చదువుతున్న విద్యార్థులు పాఠశాలలో నాణ్యమైన విద్యా అందడం లేదని అధికమంది విద్యార్థులు బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలకు వెళ్లేవారు. ఈ క్రమంలో బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న శేషగిరి బదిలీపై మంతన్ గౌడ్ తండాకు వెళ్లారు. అక్కడి విద్యార్థుల సంఖ్యను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని దృఢ సంకల్పం చేశారు. ప్రణాళిక ప్రకారం గ్రామంలో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై స్థానిక పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ యువకులకు, గ్రామ పెద్దలకు భరోసా కల్పించారు. ఉన్నత విద్యాధికారుల సహకారంతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆంగ్ల పాఠశాలగా మార్చి విద్య బోధనను కొనసాగించారు. విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలను బోధించడం తో విద్యార్థుల తల్లిదండ్రులకు శేషగిరి ఉపాధ్యాయులపై నమ్మకం ఏర్పడింది. పాఠశాల భవనాన్ని రంగులు వేయించి, పాఠశాల ఆవరణలో హరితహారంలో మొక్కలను నాటారు. ఆ మొక్కలు వృక్షాలుగా మారాయి. పాఠశాలలో బడి తోటను ఏర్పాటు చేశారు. పాఠశాల పరిసర ప్రాంతం అంతయు చదువుల వాతావరణం నెలకొల్పారు. తద్వారా తండవాసుల పిల్లలను ప్రవేట్ పాఠశాలను మాన్పించి, స్థానిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంలో సఫలీకృతులయ్యారు. శేషగిరి ప్రధానోపాధ్యాయులుగా ఉంటూ విద్యార్థులకు ఆంగ్లంపై పట్టు సాధించే విధంగా విద్యను బోధించేవారు. అయితే సాధారణ బదిలీలలో తిరిగి బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లారు. దీంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు శేషగిరి ఉపాధ్యాయులు తిరిగి స్థానిక పాఠశాలలో విద్య బోధనను అందించాలని మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై విద్యాధికారులకు సైతం వినతి పత్రం అందజేశారు.

# మహిళలపై దాడులు అరికట్టాలి




### ప్రత్యేక నృత్య ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులు

**ముస్తాబాద్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మహర్షి పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులు,ఇటీవల ట్రైని డాక్టర్ మౌమిత పై అత్యాచారం,హత్య చేయడాన్ని నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని మహర్షి స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ గాంధీ కూడలి లో విద్యార్థులు ట్రైని డాక్టర్ పై జరిగిన దాడిని విద్యార్థులు ప్రదర్శించారు. మహిళల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టి చట్టాలను అమలుచేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ట్రైని డాక్టర్ కు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే పరమావధి

### ద్విచక్ర వాహనంపై స్థానికులతో కలిసి పర్యటన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





**శ్రీకాకుళం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** టెక్కలి పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సుడిగాలి పర్యటన చేసారు. శుక్రవారం సాయంకాలం ద్విచక్ర వాహనంపై స్థానిక ప్రజలతో కలిసి టెక్కలి పర్యటనలో మంత్రి పాల్గొన్నారు. టెక్కలి పట్టణంలో అయ్యప్ప నగర్, మండా పోలం, భవానీ నగర్ కాలనీల్లో ప్రజల సమస్యలు నేరుగా అడిగి మంత్రి అచ్చెన్నాయుడు తెలుసుకున్నారు. పట్టుమహాదేవి కోనేరు సుందరీకరణ చేసి ఆహ్లాదకరంగా మార్చేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కాలనీల్లో ప్రజల నివాసాల వద్దకు నేరుగా వెళ్లిన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలు, రహదారి సమస్యలు, భూముల ఆక్రమణలు తదితర అంశాలపై సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.ప్రజల మధ్యకు వచ్చి ప్రజలతో పర్యటిస్తూ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పర్యటించడం టెక్కలిలో చర్చనీయాంశం అయ్యింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో పాటు టిడిపి, జనసేనా, బీజేపీ పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హబ్సిగూడలో.. జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ప్రారంభం




**హబ్సిగూడ, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో ఆకర్షణీయమైన ఆఫర్లతో' జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్' ను ఆవిష్కరించారు. అంతర్జాతీయంగా అతిపెద్ద ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ ఆండ్ డైమండ్స్ జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ 'ప్రకటించి తమ వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తుంది. సున్నితమైన హస్తకళలతో, కాలాలకు అతీతంగా నిలిచిపోయే ఈ ఆభరణాల వేడుకలో అన్ కట్ డైమండ్ పోల్కి రత్నాలు మొదలైనవి స్వచ్ఛమైన బంగారంలో పొదిగి, అద్భుతంగా రూపొందించబడిన ఆభరణాల శ్రేణి దర్శించే అవకాశాన్ని వినియోగదారులకు అందిస్తుంది. జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్' సందర్భంగా, వినియోగదారులు కొనుగోలు చేసే రత్నాభరణాలు అన్ కట్ డైమండ్ ఆభరణాల తరుగుపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపును, పోల్కి ఆభరణాల స్టోన్ వాల్యూపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపును పొందవచ్చు సంప్రదాయం సమకాలీన డిజైన్లతో అత్యంత జనాదరణ పొందిన మలబార్ బ్రాండ్లు ఎరా, ప్రీసియా మరియు విరాజ్ ఆభరణాల సేకరణలపై ఈ ప్రత్యేకమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. అదనంగా, పాత బంగారం మార్పిడిపై 0 శాతం తగ్గింపును, హామీతో కూడిన బైబ్యాక్ తో పాటు అద్భుతమైన షాపింగ్ అనుభూతిని అందిస్తుంది మలబార్ గోల్డ్ ఆండ్ డైమండ్స్. ఈ ఆఫర్లు సెప్టెంబర్ 8, 2024 వరకు అందుబాటులో ఉంటాయని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎమ్.పి.అహమ్మద్ తెలిపారు.కేవలం 10 శాతం ముందుగా చెల్లించడంద్వారా వినియోగదారులు తమకు కావాల్సిన ఆభరణాలను అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవచ్చు ఆభరణాలను అడ్వాన్స్ బుకింగ్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసే రోజు ధర, ఈ రెండింటిలో ఏ ధర తక్కువగా ఉంటే అదే ధరను చెల్లించి ఆభరణాలు కొనుగోలు చేయవచ్చు అన్ని రకాల ఆభరణాలకు 100 శాతం హెచ్ యు ఐ డి హాల్ మార్కింగ్ తో పూర్తి స్వచ్ఛతకు హామీ ఇస్తున్న మొట్ట మొదటి ఆభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ ఆండ్ డైమండ్స్, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎమ్.పి. అహమ్మద్ ఈ వేడుక గురించి మాట్లాడుతూ మా వ్యాపార ప్రక్రియలో ప్రతి దశలో విశ్వసనీయత, పారదర్శకత నాణ్యత కొనసాగించడం ద్వారా అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల వ్యాపారిగా మలబార్ గోల్డ్ ఆండ్ డైమండ్స్ ప్రఖ్యాతిగాంచింది. జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆండ్ తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని మలబార్ షోరూముల్లో మనోహరమైన ఈ ఆఫర్లు అందిస్తున్నాము, గనుల నుండి బంగారాన్ని సేకరించడం నుండి వినియోగదారులకు చేరే వరకు ఎంతో నిబద్ధతతో పారదర్శకత పాటించడం వలన బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా వినియోగదారుల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నామని అన్నారు.

## పండగలు ఐక్యతను చాటీ చెబుతాయి

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో జరుపుకునే పండుగలు ప్రజల మధ్యన ఉండే ఐక్యతను చాటి చెబుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని పాత బజార్, గాంధీనగర్, ఇందిరకాలనీ, నందిమల్ల గడ్డ కాలనీలలో నిర్వహించిన బోనాల పండుగలో ఎమ్మెల్యే పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులతో పాటు డబ్బు వాయిద్యాలను మోగిస్తూ భక్తులతో మమేకమైపోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించుకుందామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చెందర్,మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్లు వెంకటేష్, శరవంద,మార్కెట్ డైరెక్టర్ సురేష్,లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



**భైంసా, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** మండలం చుచుంద్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తపస్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ మాట్లాడుతూ చంద్రయాన్-3 మిషన్ ఆగస్టు 23-2023న చంద్రుని ఉపరితలంపై విక్రం ల్యాండర్ ను సురక్షితంగా, సాఫ్ట్ గా ల్యాండింగ్ చేసిన సందర్భంలో చంద్రునిపై దిగిన నాలుగో దేశంగా భారతదేశం చరిత్ర సృష్టించిందని అదే రోజును నేషనల్ స్పేస్ డే గా నిర్వహించుకుంటున్నామని, ఇందుకు కృషి చేస్తున్న శాస్త్రవేత్తల సేవలు అభినందనీయమని అన్నారు. ఇందులో ఉపాధ్యాయులు పండరి, నరేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా మచ్చేందర్

### నియామక పత్రం అందజేసిన టీఎల్ఎఫ్ చైర్మన్ కత్తి వెంకటస్వామి



**షాద్ నగర్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర లెక్చరర్స్ ఫోరం (టీఎల్ఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా బిఏఎం డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు నీరటి మచ్చేందర్ ను టిఎల్ఎఫ్ చైర్మన్ కత్తి వెంకటస్వామి నియమించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్బంగా చిన్న వయస్సులోనే తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నీరటి మచ్చేందర్ ను బీఏఎం డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నీరటి మచ్చేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన టిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ కత్తి వెంకటస్వామికి టిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య టిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో లెక్చరర్ల, ఉపాధ్యాయుల, సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## ఉప్పల్లో ట్రాఫిక్ పోలీసుల ముమ్మర తనిఖీలు

### ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు





**ఉప్పల్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్ లో ట్రాఫిక్ మల్కాజ్గిరి ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్లను పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ లో 150 వాహనాలను తనిఖీ చేసి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి లు మాట్లాడుతూ వాహనదారులు సరియైన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఎస్ఐ రఘురాం, ట్రాఫిక్ సిఐ సూర్య నాయక్, ఎస్సై ఉదయభాస్కర్, ఏఎస్ఐ భారతి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసం... బలమైన భద్రతా చట్టాలు రావాలి



**బాలాపూర్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** దేశంలో మహిళలపై జరుగుతున్న హత్యాచారాల నిందితులను కఠినంగా శిక్షించే విధంగా కఠినమైన చట్టాలు తీసుకురావాలని శ్రీ హస్తిన మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా ఎర్రం పూర్ణశాంతి గుప్తా అన్నారు. ఇటీవల కొలకత్తాలో ఒక ట్రైనీ డాక్టర్ పై కొందరు మృగాళ్లు చేసిన హత్యాచారం సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఏవైనా సమాజంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, దిశ వంటి ఎన్ని కఠినమైన చట్టాలు తీసుకువచ్చినా ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు. మహిళలు తమ రక్షణ కొరకు సెల్ఫ్ ప్రొటెక్షన్ శిక్షణ తీసుకోవాలని కోరారు. మహిళలు చంద్రమండలం లోకి వెళ్లి తమ జ్ఞాన్నాన్ని, సహాసాన్ని చూపిస్తున్నా, సాంకేతికత పెరిగిన ఈ రోజుల్లో కూడా మహిళలపై ఇటువంటి అఘాయిత్యాలు జరుగుతుండడంపై ఎన్జీఓ సంఘాలు, ప్రభుత్వాలు దృష్టి సారించి భవిష్యత్తులో మహిళలపై అఘాయిత్యాలు జరుగకుండా ప్రత్యేక చట్టాలు రూపొందించాలని ఆమె కోరారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అదనపు కలెక్టర్



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** విద్యార్థులకు సన్నబియ్యంతో అందించే మధ్యాహ్న భోజనం రుచిగా పరిశుభ్రంగా ఉండాలని పాఠశాలల ప్రాధాన ఉపాధ్యాయులు సిబ్బంది అది భాద్యతగా చూసుకోవాలి అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. శామీర్ పేట్ మండలం లోని అలియాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు సన్నబియ్యంతో అందించే మధ్యాహ్న భోజనం రుచిగా పరిశుభ్రంగా ఉండాలని అక్కడి పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి వారు సూచించారు. పాఠశాలలోని తరగతి గదులకు తిరిగి పరిశీలించారు. వంటశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్టపడి బాగా చదువుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకొవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు విద్యార్థులకు బోధించారు. మధ్యాహ్న భోజనం రోజు పెడుతున్నారా, భోజనం ఏలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసారు.

## వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెవిరెడ్డి



**తిరుపతి, అగస్ట్ 23 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తరువాత వైసీపీ బలోపేతానికి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టారు. ఇప్పటికే పార్టీలో కొన్ని కీలక మార్పులు చేర్పులు చేస్తున్న ఆయన తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ జగన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అనుబంధ విభాగాల (25 విభాగాలు) పర్యవేక్షణ బాధ్యతలను చెవిరెడ్డికి అప్పగించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా, పార్టీలో అనుబంధ విభాగాలకు అధ్యక్షుడుగా పనిచేసిన ఆయనకు ప్రతిపక్షంలో పార్టీని ఎలా బలోపేతం చేయాలన్న విషయాలలో అపారమైన అనుభవం ఉంది. అంతేకాక పార్టీ అధినేత జగన్ ఏ పని అప్పగించినా సరే విజయవంతంగా పూర్తి చేయడం చెవిరెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. కనుకనే అత్యంత కీలకమైన పదవుల్లో ఒకటైన పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డికి అప్పగించినట్లు సమాచారం. పార్టీ అధినేత వైఎస్ జగన్ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయక రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తానని చెవిరెడ్డి స్పష్టం చేశారు.

## నవీపేట్ నూతన ఎస్సైకి సన్మానం



**నవిపేట్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన యస్.ఐ,కే.వినయ్ కూమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సల్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు మండలంలోని అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. గ్రామంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా ప్రతీ ఒక్కరు సామరస్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, నాళేశ్వర్ గ్రామస్థులు,కోనేరు బీమరేడ్డి,కుమ్మరి సంజీవ్,తోట రమేష్,ఆర్మూర్ గణేష్,కృష్ణ,మోహన్ తదితరులు ఉన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌ల పర్యవేక్షణకు..

# అడిషనల్ డైరెక్టర్ ను కేటాయించాలి

- నేటికీ తెలంగాణ నుండి వెల్ నెస్ సెంటర్ల పర్యవేక్షణ
- తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి ఢిల్లీలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ రోలోసింగ్ తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే అయిదు నగరాలలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఉన్నాయని కొత్తగా తిరుపతి నగరంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కానుందని ఆమెకి దృష్టికి తీసుకెళ్లారు. వెల్‌నెస్ సెంటర్‌లలో మొత్తం 23,326 మంది కార్డ్ హోల్డర్లు ఉన్నారని 56,951 లబ్ధిదారులుగా నమోదు చేసుకున్నారని, పదవీ విరమణ కారణంగా లబ్ధిదారుల సంఖ్య మరింత పెరుగుతుందని ఆమెకి వివరించారు. రాష్ట్రాల పునర్విభజన తర్వాత కూడా, వెల్‌నెస్ సెంటర్‌లను తెలంగాణ రాష్ట్రానికి చెందిన సిజీహెచ్ఎస్ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ నియంత్రణ, పర్యవేక్షణలోనే ఉన్నాయని ఆమెకి తెలియజేసారు. శస్త్ర చికిత్సలు, ప్రత్యేక చికిత్స, బిల్లుల రీయింబర్స్‌మెంట్, మందుల జారీకి సంబంధించిన అన్ని అనుమతులు సిజీహెచ్ఎస్ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ పరిధిలోని అంశాలు కావడం ఆంధ్రప్రదేశ్ వెల్‌నెస్ సెంటర్‌లకు హైదరాబాద్ నగరం దూరంగా ఉండటంతో పలు రకాల అనుమతులు, మందులు మొదలైన వాటిని పొందడంలో జాప్యానికి కారణమవుతోందని రోలోసింగ్ కి వివరించారు. ఆంధ్రప్రదేశ్ వెల్‌నెస్ సెంటర్‌ల పర్యవేక్షణ, పరిపాలన, కార్యకలాపాల కోసం రాష్ట్రానికి అడిషనల్ డైరెక్టర్ అవసరం ఉందని డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకెళ్లానని,ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు చేపడతామని ఆమె తెలియజేసారని తిరుపతి ఎంపీ గురుమూర్తి తెలిపారు.

# సెప్టెంబర్ 1న ఉద్యోగుల బ్లాక్ డే



- విజయవాడలో జరుగు సిపిఎస్
- ఉద్యోగుల సదస్సును విజయవంతం చేయండి

**తిరుపతి, అగస్ట్ 23 (నిఘా న్యూస్):** సెప్టెంబర్ 1వ తేదీన బ్లాక్ డే గా పరిగణిస్తూ విజయవాడలో జరిగే ఉద్యోగులు సదస్సును విజయవంతం చేయాలని అసోసియేషన్ అధ్యక్షులు కోరారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో బ్లాక్ డే / సి పి ఎస్ ఉద్యోగుల సదస్సు కార్యక్రమంపై ఆంధ్రప్రదేశ్ సి పి ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలు సి పి ఎస్ రద్దు అని జిపిఎస్ తెచ్చారని, సకాలంలో డి ఎ లు అని ఒక కూడా ఇవ్వలేదని, మెరుగైన హాలో పి ఆర్ సి అని రివర్స్ పి ఆర్ సి బలవంతంగా రుద్దారని, ఉద్యోగుల ఫ్రెండ్లీ అని అరెస్టులు, కేసులు పెట్టారని, ప్రశ్నించిన ప్రతి గొంతుకను అధికారంతో, అధికారులతో అరాచకానికి ప్రయత్నించారని తెలిపారు. ఈ విషయాలన్ని గతంలో అందరికి విదితమే అని, అందుకే నిశబ్ద ఓటు విప్లవం పుట్టిందని, అహంకారం కనుమరుగైందని తెలిపారు. మన విప్లవమో లేక చేసిన పాపాలో ఉద్యోగుల కుటుంబాల ఉసురు తగిలో గత ప్రభుత్వం వెళ్లిపోయిందని. అంతటితో మనం గట్టెక్కాం అని అనుకుంటే పొరపాటే అని, ఇప్పటి ప్రభుత్వం మనల్ని అవమానించక పోయినప్పటికి, వేధించక పోయినప్పటికి న్యాయంగా మనకు అర్హత కలిగిన రాయితీలు, ఆర్థిక ప్రయోజనాలు, ఆర్థికేతర అవసరాల గురించి ఒక ఆలోచన చేయవలసి ఉందని తెలిపారు. ప్రతి ఒక సి పి ఎస్ ఉద్యోగి ప్రతి సంవత్సరం ఏపిసిపిఎస్ఈ ఏ అధ్వర్యంలో జరిగే బ్లాక్ డే సిపిఎస్ ఉద్యోగుల సదస్సుకి విజయవాడలోని ప్రెస్ క్లబ్ వేదికగా సెప్టెంబర్ 1, 2024, ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగు సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిపిఎస్ ఉద్యోగులకు చీర్ల కిరణ్ పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, టీటీడీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు జల్లా శివ ప్రసాద్, ఏ .పి.సి.పి.ఎస్. ఈ ఏ స్టేట్ కౌన్సిలర్ లు భరత్ కుమార్, శ్రీకాంత్,గంట భరత్, సునీల్ కుమార్ యాదవ్, అంకయ్య,ఈశ్వర్ నాయక్, మస్తాన్ రావు, గుణ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ రహదారి విస్తరణ చేపట్టాలి




### సిఐటియు ఆధ్వర్యంలో ఇంద్రేశం దర్గా వద్ద సంతకాల సేకరణ

**పటాన్ చెరు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** పటాన్ చెరు నుండి ఇంద్రేశం మీదుగా దౌల్తా బాద్ వెళ్ళే అర్ అండ్ బి రహదారి విస్తరణ చేపట్టాలని, గుంతలు పడిన రోడ్డు కు వెంటనే మరమ్మతులు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఇంద్రేశం దర్గా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంద్రేశం రహదారి పూర్తిగా పెద్ద పెద్ద గుంతలు అయి వాహనదారులు నరకం చూస్తున్నారన్నారు. ఈ ప్రాంతం దినదిన అభివృద్ధి చెందుతున్న దని అన్నారు. ముఖ్యంగా జిఎంఆర్ రహదారి పూర్తిగా గుంతలమయం అయి వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముత్తంగి రింగు రోడ్డు నుండి శివనగర్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ కోసం 20 కోట్ల రూపాయలు హెచ్ఎండిఎ ప్రతి పాదనలు పంపి, మంజూరు చేసిన రహదారి విస్తరణకు నోచుకోవటం లేదని మండిపడ్డారు. ప్రస్తుతం గుంతలు పూడ్చేందుకు 3 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపిన ఎలాంటి పురోగతి లేకపోవడం దారుణం అన్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన రోడ్డు మీద అనేక ప్రమాదాలు జరుగుతున్న ఇప్పటికే పట్టించుకున్న పాపాల పోవటం లేదని ఆరోపించారు. రహదారి విస్తరణ చెప్పట్టే వరకు పెద్దయెత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్ సురేష్ కుమార్, సురేష్, వరప్రసాద్, శ్రీనివాస్, రాములు, రామకృష్ణ, సురేష్, సాగర్, నరేంద్ర, వీరయ్య, శ్రీనివాసరావు, నవీన్ పాల్గొన్నారు.

# రెండు వేర్వేరు కేసుల్లో... ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

### 33 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం



**తిరుపతి, అగస్ట్ 23 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా బాలపల్లి అటవీ ప్రాంతంలోనూ, తిరుపతి జిల్లా చంద్రగిరి టవునులో 33 ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకుని,8మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ పోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.శ్రీనివాస్ అధ్వర్యంలో గురువారం రెండు టీమ్ లను ఆపరేషన్లలో భాగంగా అన్నామయ్య జిల్లా బాలపల్లి, భాకరాపేట అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కే. అల్లిబాషా టీమ్ స్థానిక అటవీ అధికారులతో కలసి సిద్దలేరు నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు శుక్రవారం ఉదయం రాజంపేట డివిజన్ బాలపల్లి బీటు పరిధిలో దాట్లు సమీపానికి చేరుకునే సరికి కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని టాస్క్ ఫోర్స్ టీమ్ చుట్టుముట్టే సరికి దుంగలను పడేసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వీరిలో 6 గురిని అదుపులోకి తీసుకోగలిగారు. వీరిని తమిళనాడు కల్లకురుచ్చి జిల్లాకు చెందిన చంద్రశేఖర్ (22), శంకర్ (29), వెంగటేశన్ (34), ఎంజీఆర్ (46), లక్ష్మణన్ (57), సెల్వరసు (21)లుగా గుర్తించారు. ఆప్రాంతంలో పడి ఉన్న 25 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఆర్ఐ (ఆపరేషన్స్) కే.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ కేఎస్ కే లింగాధర్ టీమ్ తిరుపతి జిల్లా చంద్రగిరి వైపు కల అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టింది. కల్యాణి డ్యాం నుంచి ఎంట్రీ, ఎగ్జిట్ పాయంట్లను తనిఖీ చేపట్టారు. భాకరాపేట రేంజి, నాగపట్ల సెక్షన్ పరిధిలోని నరసింగాపురం రైల్వే బ్రిడ్జి కింద కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలను లోడింగ్ చేస్తూ కనిపించారు. వీరిని సమీపించడంతో గుర్తించిన స్మగ్లర్లను కారు నడుపుకుంటూ వేగంగా వెళ్లిపోయారు. వీరిని లింగాధర్ టీమ్ మోటారు సైకిళ్లపై చేజ్ చేసి, చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అడ్డుకున్నారు. కారు డ్రైవరు సహ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కారులో ఏడు ఎర్రచందనం దుంగలు లభించగా, రైల్వే బ్రిడ్జి కింద ఒక ఎర్రచందనం దుంగ లభించింది. వీరిద్దరిని తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన హరిస్టాటిల్ రవి (30), రంజిత్ చిన్నపయ్యన్ (30)లుగా గుర్తించారు, కారు, 8 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 28 నుండి 68వ స్కూల్ గేమ్స్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, చురుకుదనం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు నిర్వహిస్తోందని, ఈనెల 28వ తేదీన పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో లాంఛనంగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఈటిలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్జిఎఫ్ క్రీడోత్సవాల ఏర్పాట్లపై చర్చించారు. క్రీడోత్సవాలలో భాగంగా కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారులు రాథోడ్, జెమినీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో





**ధర్మపురి, ఆగష్టు 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐనాల ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖి చేశారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవసేనతో కలిసి పాఠశాలలోని వంట గది పరిసరాలను పరిశీలించి, వంటకు సంబంధించిన స్టాక్ వివరాలను పరిశిలించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధుల ప్రభలే విధానాలను, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహనా కల్పించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మరియు వసతి గృహ పరిసరాలను సందర్శించి అపరిశుభ్రత గల ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రత చేపట్టుటకు గ్రామ పంచాయతి కార్యదర్శికి తగు సూచనలు చేశారు.ప్రతి శుక్రవారం స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి కె.రమేష్, ఏపిఓ రవి, పంచాయతి కార్యదర్శి సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,సిబ్బంది పాల్గొన్నారు.


## మహిళా జర్నలిస్టుపై దాడిని అందించిన ప్రెస్ క్లబ్




**పెబ్బేరు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్ట్ సరిత, విజయరెడ్డి లపై జరిగిన దాడిని శుక్రవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించే వారిని గొంతు నొక్కడం సరికాదని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే మీడియా జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదని, ఇలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బాలరాజు, ప్రధాన కార్యదర్శి పరుశరాములు, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్,భాష,నాగరాములు,రమేష్,రాములు,ఎద్దుల రాము తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు గడిస్తున్న ఫేక్ ముఠా అరెస్టు

### డబుల్ ఇండ్లు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన నిందితులు



**మల్కాజిగిరి, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతున్న ముఠాను రాచకొండ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నిందితుల్ని మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని డబ్బులు దండు కుంటున్నారని సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతూ మోసాలకు పాల్పడుతున్నరని కమిషనర్ వివరించారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్టు కమిషనర్ ప్రకటించారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే.. గ్రామాలను స్వర్ణ మయం చేయాలి

## సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చూపకండి: ఎమ్మెల్యే నాని

**రామచంద్రాపురం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** దేశానికి పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) అన్నారు. శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గంలోని కమ్మ కండ్రిగ, పెరుమాళ్ళపల్లి, చంద్రగిరి, వడ్డేపల్లి, చిన్నగొట్టుగ ల్లు గ్రామాలలో స్వర్ణ గ్రామం పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ మారాలంటే గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకునేందుకు ప్రజలే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్రాలలోని ఎన్డీఏ ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నదని పేర్కొన్నారు. చంద్రగిరిని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా జీవిత లక్ష్యంఅని ఆయన అన్నారు. నేను ఎమ్మెల్యేను కాదు ప్రజల మనిషిని,ప్రజల కోసం ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రజా సేవకులైన అధికారులు ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపకుండా త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధిలో గ్రామ ప్రజలే ప్రముఖ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామ సభలో ప్రజలు



ఎంపిక చేసిన పనులకే నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అందరం కలిసికట్టుగా అభివృద్ధికి నడుం బిగించి నియోజకవర్గంలోని ఆరు మండలాల ను అభివృద్ధి చేసుకుందామని కోరారు. రాష్ట్రంలోని చంద్రగిరి నియోజకవర్గాన్ని స్వర్ణ చంద్రగిరి గా మార్చుకుందామన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు సమస్యలపై విన్నతులను ఎమ్మెల్యే పులివర్తి నాని స్వీకరించి,, సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటరమణ, టిడిపి నాయకులు జనార్ధన్ చౌదరి, తిరుమల్ రెడ్డి, ఎన్ చిన్నబాబు, టి కేశవులు నాయుడు, పి విజయ్ కుమార్, కే నరసింహారెడ్డి, వెంకట ప్రసాద్, సర్పంచ్ కావ్య, కాకర్ల వేణు, లంబోదర్ నాయుడు, అర్జున్ నాయుడు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలకుర్తిలో గద్దర్ ప్రధమ వర్ధంతి సభ

**పాలకుర్తి, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1948లో దళిత కుటుంబంలో జన్మించాడు. విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ లో, ఇంజనీరింగ్ విద్య హైదరాబాద్ లో జరిగింది. 1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడు. భావ వ్యాప్తికోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేసారు. ప్రత్యేక తెలంగాణ కై ఉద్యమించిన వీరుడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పాటలు ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చాయి. గద్దర్ మరోసారి వెనుకబడిన కులాలు, నిమ్న కులాల ఉద్ధరణ ఉద్దేశంతో ఒక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం తన మద్దతును తెలపటానికి ప్రారంభించారు. బలమైన కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నప్పటికీ, ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించే భారతదేశంలోని కొన్ని కమ్యూనిస్ట్ పార్టీలతో తన భావాలను పంచుకోలేదు. దీనిని బట్టి చూస్తే ప్రత్యేక తెలంగాణ కోరుకున్న నాయకుల్లో గద్దరు కూడా ఒకరు. గద్దర్ మొదటి నుంచి తెలంగాణవాదిగానే ఉన్నారు. మావోయిస్ట్ పార్టీ తెలంగాణకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నప్పుడు కూడా ఆయన తెలంగాణకే మద్దతు తెలిపారు. దేవేందర్ గౌడ్ నవ తెలంగాణ పార్టీ పెట్టినప్పుడు ఆయనకు కూడా మద్దతు తెలిపారు గద్దర్. పాటలతో ప్రజల్లోకి ఆయన రాసిన పాటల్లో "అమ్మ తెలంగాణమా" అనే పాట ఎంతో ప్రజాదరణ పొందింది. తెలంగాణలోని అన్ని అంశాలను స్పృశిస్తూ సాగింది ఈ పాట. ఆయన రాసిన "నీ పాదం మీద పుట్టు మచ్చ నై చెల్లెమ్మ" అనే పాటకు ఉత్తమ గీతంగా నంది అవార్డు వచ్చింది. అయితే ఆయన ఆ అవార్డ్‌ను తిరస్కరించారు. ఇటీవల ఆయన మరోసారి జై బోలో తెలంగాణ సినిమాలో తెరపైన కనిపించారు. 'పొడుస్తున్న పొద్దూ' మీద పాట ఆయనే రాసి పాడి, అభినయించారు. ఈ పాట అద్భుత విజయం సాధించింది. అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా అనే పాటను ఎంతో ప్రాచుర్యం పొందింది. ఇలాంటి ఎన్నో ఉద్యమ గీతాలను రచించి, ఆడి పాడి ప్రజల్లో చైతన్య జ్వాలలను రగిలించిన అమరవీరుడు గద్దర్. గుండెపోటు కారణంగా 2023 జూలై 20న హైదరాబాద్, అమీర్ పేట్ లోని అపోలో ఆసుపత్రిలో చేరిన గద్దర్ కు ఆగస్టు 3న వైద్యులు బైపాస్ సర్జరీ చేశారు. తరువాత ఆసుపత్రిలోనే చికిత్సపొందిన గద్దర్ ఊపిరితిత్తులు, యూరినరీ సమస్యలతో 2023, ఆగస్టు 6న మధ్యాహ్నం 3 గంటలకు మరణించారు. సాయుధ పోరు నుండి సామాజిక పోరాటాల వరకు ప్రజలను తన ఆట,పాట, మాట ద్వారా 70 వసంతాల పాటు ప్రజల కోసమే పరితపించి పోరాడిన ప్రజా




యుద్ధనౌక గద్దర్ ప్రధమ వర్ధంతి సభను నేడు పాలకుర్తిలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టారు నిర్వాహకులు. గద్దర్ అంతిమ యాత్రలో హఠాత్ మరణం చెందిన సియాసత్ ఉర్దూ పత్రిక ఎడిటర్ ప్రజా జర్నలిస్ట్ జహీర్ అలీ ఖాన్ ప్రథమ వర్ధంతి కూడా పాలకుర్తిలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాశీం మాజీ మావోయిస్టు అగ్ర నాయకులు జంపన్న.అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య అధ్యక్షురాలు విమలక్క మూఢనమ్మకాల నిర్మూలన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్. డాక్టర్ జీలకర్ర శ్రీనివాస్ విసికే తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిళ్ళ రమేష్ రాజా. ఇంకా అనేకమంది కవులు, కళాకారులు, రచయితలు హాజరవుతున్న ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య తెలియజేశారు.

# ఉద్యమకారులకు.. ఇచ్చిన హామీలు నెరవేర్చండి

## చైతన్య యాత్రను విజయవంతం చేయండి



**వలిగొండ. ఆగస్టు 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటవ తారీఖున భువనగిరిలో రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం బైకు ర్యాలీ ఉంటుందని వలిగొండ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ప్రతి ఉద్యమకారుడు చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

### నాన్ టీచింగ్ సిబ్బంది..

# ఛలో హైదరాబాద్ కరపత్రం విడుదల



**పాలకుర్తి, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ స్కూల్ అండ్ కాలేజీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్ టియు) తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు కొత్తపల్లి రవి కోరారు.పాలకుర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ స్కూల్ లో నాన్ టీచింగ్ సిబ్బంది తో కలిసి ఛలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం కస్తూర్బా గాంధీ స్కూల్ అండ్ కాలేజీలలో బోధన సిబ్బంది వయస్సు 65 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్ అయిన వాళ్ళకి ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరికి నెలకు రూ 18వేలు చెల్లిస్తూ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. విద్యా బోధనలో ఉన్న అన్ని శాఖల వారికి సమాన వేతనాలు ఇవ్వకుండా తేడాలు చూడటం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ లోపాలను సరిచేయాలని డిమాండ్ తో ఆగస్టు 30న చలో ఎస్ పిడి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాదులోని స్కూల్ ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు జరిగే దర్నాలో నాన్ టీచింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి కళ్ళ తెరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి షరీఫ్, పద్మ, సుమలత, లక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్ల వేటలో చైన్ మెన్లు..!

## అనేక సంవత్సరాలుగా తిష్ట వేసుకుని కూర్చున్న తాత్కాలిక ఉద్యోగులు

- అధికారులు ఎందరో బదిలీ అయినా వారిని మాత్రం ఎవరు తాకరు
- టౌన్ ప్లానింగ్ లో చక్రం తిప్పుతున్న చైన్ మెన్లు
- చైన్ మెన్ల ఆగడాలను అరికట్టాలని ఫిర్యాదులు
- జిహెచ్ఎంసి-16 (అంబర్ పేట) సర్కిల్లో చైన్ మెన్ల హవా

**అంబర్ పేట, ఆగస్ట్ 23 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి సర్కిల్-16 అంబర్ పేట నియోజకవర్గం టౌన్ ప్లానింగ్ విభాగం చైన్ మెన్ల( అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల) హవా జోరుగా కొనసాగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నియోజకవర్గంలోని 5 డివిజన్లలో ఎక్కడ కొత్త ఇలు ,, భవనం కడితే అక్కడ వాలిపోతున్న చైన్ మెన్లు సదరు యజమానుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ సర్కిల్ పరిధిలోని అంబర్ పేట, బాగ్ అంబర్ పేట్, నల్లకుంట, గోల్నాక, కాచిగూడ డివిజన్లలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు బహిరంగంగా కొనసాగుతున్నాయి. సదరు భవనాల యజమానులు జిహెచ్ఎంసి నుండి జి ప్లస్ టూ అనుమతి పొంది 80-100 చదరపు గజాల స్థలంలో ఎలాంటి సెట్ బ్యాగ్ లేకుండా ఆరేడు అంతస్తుల బహుళ నిర్మాణాలను చేపడుతున్నారు. అదేవిధంగా అపార్ట్మెంట్లు నిర్మించే బిల్డర్లు నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ స్థలంలో నిర్మాణాలు చేపట్టడంతో పాటు, పై అంతస్తులు పెంట్ హౌస్ లు నిర్మిస్తున్నారు. మరి కొంతమంది యజమానులు అసలు అనుమతులు తీసుకోకుండానే యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదే అదనుగా అంబర్ పేట సర్కిల్లో విధులు నిర్వహిస్తున్న తాత్కాలిక ఉద్యోగి (చైన్ మెన్) రజ్వీరుద్దీన్(రజ్వి), ఇదే విభాగంలో పనిచేసి పదవి విరమణ పొందిన మరో రిటైర్డ్ ఉద్యోగి తో కలిసి సదరు భవన యజమానులు, బిల్డర్లను సంప్రదిస్తూ వసూళ్ల పర్వానికి శ్రీకారం చుడుతున్నట్లు సర్వత్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత పదేళ్లుగా టౌన్ ప్లానింగ్ విభాగంలో తిష్ట వేసిన సదరు తాత్కాలిక ఉద్యోగులు పర్మిషన్ తర్వాత నిర్మించే ఒక అంతస్తుకు ఇంత చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఈ విభాగంలో టౌన్ ప్లానింగ్ ఏసిపిగా, సెక్షన్ ఆఫీసర్ గా పని చేసిన అధికారులకు వీరు కొంత మొత్తం ఇచ్చి వసూళ్ల పర్వాన్ని నిర్విఘ్నంగా కొనసాగించినట్లు తెలిసింది. ఈ క్రమంలో సదరు టౌన్ ప్లానింగ్ ఏసీపీలు ,సెక్షన్ ఆఫీసర్లపై ఫిర్యాదులు రావడంతో జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు వారిపై బదిలీ వేటు వేశారు. తాజాగా ఇదే విభాగంలో సెక్షన్ ఆఫీసర్ గా పనిచేసిన శ్రీధర్ పై అవినీతి ఆరోపణలు రావడంతో ఆయనను ఉన్నతాధికారులు బదిలీ చేశారు. గత పదేళ్లలో దాదాపు ఐదారు మంది




ఏసీపీలు, పదిమంది వరకు సెక్షన్ ఆఫీసర్ల పై బదిలీ వేటుపడిన, సదరు చైన్ మెన్లపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అనుమానాలకు తావిస్తుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా చైన్ మెన్ రజ్వీరుద్దీన్ అక్రమ వసూళ్లపై తాము జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకులేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి సర్కిల్ పరిధిలో జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

# బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక

**అడ్డగూడూరు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆదేశాల మేరకు అడ్డగూడూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో బిజెపి నూతన మండల కార్యవర్గం & మోర్చా పదవులను నియమించడం జరిగింది. బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులుగా మరాఠీ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శులుగా కొత్తోజు నవీన్ కుమార్,లింగాల నరసింహ, బిజెపి మండల కార్యదర్శులుగా దేశ బోయిన నాగరాజు, నిమ్మల యాదగిరి, లింగమల్లు, ఓబిసి మోర్చా అధ్యక్షులుగా గూడ అవిలయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఏనుగు బీరుమల్లు యువ మోర్చా అధ్యక్షులుగా గోలి సుమన్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బోయిన యాకస్వామిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ వెంకటేశ్వర్లు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# 18 లక్షలతో.. కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భవాని నగర్ లో 18 లక్ష ల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు శంకు స్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటి కప్పుడు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏఈ కీర్తి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో హైడ్రా.. ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు..?



**ఖమ్మం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** ఇప్పుడు తెలంగాణలో హైడ్రా గురించే చర్చ జరుగుతోంది. తెల్లారేసరికి అక్రమ నిర్మాణాలు నేలమట్టం అవుతుండటంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. జీహెచ్ ఎంసీ పరిధిలో ప్రభుత్వ భూములు, చెరువులు, కొలనులు, నాలాల రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను జిల్లాల్లోనూ ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఉన్నతాధికారులు ఈ విషయమై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు అనేకం కబ్జాకు గురైనట్లు పూర్తి సమాచారం ఉండటం, జిల్లాకు చెందిన మంత్రులు సైతం ప్రత్యేక సెల్ ఏర్పాటుపై పరిశీలన చేస్తామంటూ చెప్పడంతో అక్రమార్కులు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. హైడ్రా విషయంలో ఫలితాలు బాగుండటంతో జిల్లాలో కూడా ఈ రకమైన వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్న ప్రభుత్వం. అందుకు అనుగుణంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఏజెన్సీని జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. ఖమ్మం జిల్లాలో అనేక కబ్జాలు బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రభుత్వ భూములు, చెరువులు అనేకం కబ్జాకు గురయ్యాయనే విషయం తెలిసిందే. అనేక చెరువులు నామ రూపాల్లేకుండా పోయి రియల్ వెంచర్లు దర్శనం ఇస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకుల అండదండలతో బినామీలు వెంచర్లు ఏర్పాటు చేయడం ఒక విషయమైతే సొంతంగా స్థలాలను ఆక్రమించుకుని భవంతులు నిర్మించుకున్నారు. ప్రభుత్వ భూముల దగ్గర్లో రైతుల నుంచి ఎకరా, అరెకరం కొనుగోలు చేసి మిగతా ప్రభుత్వభూమిని ఎకరాల కొద్ది ఆక్రమించుకుని దొంగ కాగితాలు ప్రిపేర్ చేశారు. ఆ కాగితాలతో తమకు అనుకూలంగా అన్ని అనుమతులు పొంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వందల ఎకరాల కొద్ది ప్రభుత్వ భూమి ఈ విధంగా అక్రమార్కుల చెరలో ఉన్నట్లు ఇప్పటికే గుర్తించిన జిల్లా మంత్రులు హైడ్రా విషయంలో త్వరలో కీలకమైన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తుంది.

# సింగరేణి ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

## జీఎం (ఎడ్యుకేషన్)వెల్లడి

**కొత్తగూడెం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణలపై నేపథ్యంలో అతడిపై సస్పెన్షన్ వేటు వేస్తూ సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం ఉపాధ్యాయుడు పోలీసుల అదుపులో ఉన్నారని, తక్షణమే ఇతనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్) బి.నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారణ తర్వాత ఆరోపణలు రుజువైతే తీవ్ర చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో బాలికలు, వారి తల్లిదండ్రులకు పూర్తి భరోసా ఇస్తున్నామని, అలాగే ఇటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సత్ప్రవర్తన లేని ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థుల భద్రతకు యాజమాన్యం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# సర్కారు స్థలాలను... ప్రైవేట్ భూములుగా మారుస్తున్న మాఫియా

- నేడు రియల్ ఎస్టేట్ వెంచర్‌గా పరిణామం
- తప్పుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- భూములు తిరిగి ఇచ్చేవరకు బీఎస్పీ అండగా ఉంటుంది
- బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్




**బాలాపూర్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ దళిత రైతులకు న్యాయం జరిగేవరకు బీఎస్పీ అండగా ఉంటుందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ భూ బాధితులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం భూబాధితులు తమకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చి జరిగిన అన్యాయాన్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 16,27,18,20 లలో ఉన్న సుమారు 24 ఎకరాల 22గుంటల భూమి ఆ గ్రామ దళితులు వ్యవసాయం చేసుకుంటూ తమ పోషణ జరుపుకొనే వారని, 1987వరకు ఆభూమి అసైన్డ్ ల్యాండ్ క్రింద ప్రభుత్వ రికార్డులలో ఉండగా కొన్ని సంవత్సరాల క్రితం అభూమి ఆ గ్రామంలోని మదిరెడ్డి కుటుంబ సభ్యులు, కొందరు భూస్వాములు తమ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించారని అన్నారు. అయితే రికార్డులలో ప్రభుత్వ భూమిగా పేర్కొన్న సదరు భూమి ప్రైవేటు భూమిగా ఎలా మారింది, దానికి సహకరించిన అధికారులపై వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్డీవో లు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సదరు భూస్వాములకు ప్రభుత్వ భూమిపై ఎలాంటి హక్కులేదని వారు గ్రహించి వెంటనే దళిత భూ బాధితులకు అప్పగించాలని బీఎస్పీ పార్టీ కోరుతుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దళితులు ప్రభుత్వ కార్యాలయాలు వెంబడి తిరుగుతున్నా న్యాయం జరుగతలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని దళిత రైతులు కలిసి న్యాయం చేయాలని కోరగా న్యాయం చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. దళితుల భూమిని లాక్కోవడం సరికాదని అన్నారు. లేదంటే బీఎస్పీ ఆధ్వర్యంలో కల్వకుర్తి లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసుమల్ల ఏసేపు, పెనుమల్ల సుధాకర్, ధన్నారం బాలు తదితరులు పాల్గొన్నారు.



క్రెడాయి హైదరాబాద్ వారి అధ్వర్యంలో నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద అగస్ట్ 23,24,25 తేదీలలో 3 రోజుల పాటు జరగనున్న ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, బీఅర్ఎస్ సీనియర్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి కలిసి పాల్గొన్నారు.
– నాగోలు, ఆగస్టు 23 (నిఘా న్యూస్):

## ఉప్పల్‌లో ఎస్ఎఫ్ఏ వసూళ్ల దందా

### ఉన్నతాధికారుల మౌనంపై అనుమానాలు



**ఉప్పల్, ఆగష్టు 23(నిఘా న్యూస్):** ఉప్పల్ మున్సిపల్ సర్కిల్-2 శానిటేషన్ విభాగం ఉప్పల్ డివిజన్ లో శానిటరీ ఎస్ఎఫ్ఏ అక్షయ్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు పలు కిరాణా దుకాణ యజమానులు ఆరోపించారు. కిరాణా షాపులకు లైసెన్సులు ఉండాలంటూ డబ్బులు వసూలు చేసి, డబ్బులిచ్చాక ముఖం చాటేస్తున్నట్లుగా తెలిపారు. ఎస్ఎఫ్ఏ అక్షయ్ కు అధికారులు చెప్పినా మాట వినడం లేదని తెలుస్తోంది. అక్రమాలకు పాల్పడుతున్న అతడిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి ఊరట

### ఇవిఎం ధ్వంసం కేసులో హైకోర్టులో బెయిల్

**అమరావతి, ఆగస్ట్ 23(నిఘా న్యూస్):** మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి భారీ ఊరట లభించింది. ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసులో ఆయనకు ఏపీ హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం పలు షరతులు విధించింది. రూ.50 వేలు విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని, పాస్ పోర్ట్ అప్పగించాలని తెలిపింది. అలాగే, ప్రతీ వారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎదుట సంతకం చేయాలని ఆదేశించింది. కాగా, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున పాల్వాయిగేట్ సమీపంలోని పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన కేసుతో పాటు, పోలీసులపై దాడి కేసులో ఆయన అరెస్టై ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్నారు. జూన్ 26 నుంచి ఆయన జైల్లోనే ఉన్నారు. అయితే, తనకు బెయిల్ మంజూరు చేయాలని పిన్నెల్లి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఎట్టకేలకు పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. నెల్లూరులోని కేంద్ర కారాగారం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## విచ్చలవిడిగా మత్తు పదార్థాల అమ్మకాలు

### మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత
### పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్



**నాచారం, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ పరిసర కాలనీ ప్రాంతాల్లో యువత గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, ఇట్టి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మత్తు పదార్థాలకు బానిసైన వారిని కౌన్సిలింగ్ ఇవ్వాలని డివిజన్ లో చాలాచోట్ల స్థానికులు ఇబ్బంది పడ్డారని మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికి అర్థం కాక ప్రజలను భయాందోళన గురి చేస్తూ వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటూ కొంతమంది యువత తప్పుడు దారిలో ఉంటున్నారని నాచారం ఇన్స్పెక్టర్ రూద్వీర్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేసిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. సీఐ రుద్వేర్ కుమార్ స్పందించి తొందరలోనే మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్య తీసుకుని వీలైతే డివిజన్ లో యువతకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పైళ్ల ప్రవీణ్ కుమార్ భూమండ్ల శ్రీశైలం మెండ రఘు నాగరం చంద్రశేఖర్, మహేష్, మచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో పోలీస్ ట్రైనింగ్ కాలేజీ

### నాగన్ పల్లి గ్రామంలో స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ సుధీర్ బాబు

**మల్కాజిగిరి,ఆగస్టు23 (నిఘా న్యూస్):** హైదారాబాద్ సిటీ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ తరహాలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో అత్యాధునిక ట్రైనింగ్ కళాశాల ఏర్పాటు చేయనున్నారు. అందుకు అనువైన ప్రదేశం కోసం ఇబ్రహీంపట్నం పరిధిలోని నాగన్ పల్లి గ్రామంలో సర్వే నంబరు 291 స్థలాన్ని కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు. కళాశాల ఏర్పాటుకు ఈ ప్రదేశం అనుకూలంగా ఉంటుందని,అందుకు అవసరమైన చర్యలు మొదలు పెట్టాలని డీసీపీ మరియు ఎసిపిలను ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులతో సీపీ సమావేశమైనారు. స్టేషన్ పరిధిలో నేర నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి సరఫరా, వినియోగాన్ని అరికట్టాలని ఆదేశించారు. వాహనాల పత్రాల చెకింగ్ క్రమం తప్పకుండా నిర్వహించాలని తద్వారా ఇతర అనుబంధ నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.



## గీత కార్మికులకు... కాటమయ్య రక్షణ కవచ్‌పై శిక్షణ





**దమ్మపేట, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** దమ్మపేట గీత కార్మిక సొసైటీకి చెందిన గీత కార్మికులకు అశ్వారావుపేట పట్టణంలో ప్రొహిబిషన్ అండ్ ఆబ్కారి శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి ఇందిర సమక్షంలో తెలంగాణ రాష్ట్ర కాటమయ్య రక్షణ కవచ్ కోఆర్డినేటర్ సూర్యాపేటకు చెందిన బెల్లంకొండ వెంకటేశ్వర్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట గీత కార్మిక సొసైటీ కి చెందిన సభ్యులకు అశ్వరావుపేట పట్టణంలో గల గోకుల బంధంలో గల తాటి వనాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట గీత కార్మిక సొసైటీ సభ్యులు ఆరేపల్లి సాంబశివరావు, ప్రెసిడెంట్ బాబురావు, గోవింద్, బుర్రా వెంకన్న బాబు, దమ్మపేట సొసైటీకి చెందిన సభ్యులు కొనకళ్ళ లక్ష్మీనర్సు, యార్లగడ్డ సూరి, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కొనకళ్ళ వెంకట్రావు, గొల్లపల్లి సత్యనారాయణ, కొనకళ్ళ వెంకటేశ్వరరావు, కొనకళ్ళ చెన్నారావు, గొల్లపల్లి శ్రీను, మహేష్ మారగాని మహేష్, బైగాని నాగు, రాజులపాటి మల్లయ్య, యార్లగడ్డ వెంకటాచలం, పానుగంటి చెన్నారావు, కొనకళ్ళ వెంకటేశ్వరరావు, మిద్దే లక్ష్మణరావు, యార్లగడ్డ సత్తిబాబు, బొమ్మగాని శ్రీను, బలగాని కృష్ణ, మిడతా శ్రీను, యార్లగడ్డ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ధర్నాలో రైతులు లేనే లేరు

### రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ కు లేదు



**బాలాపూర్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ఆ పార్టీ అధికారంలో ఉన్న 10ఏళ్లలో చేయలేని రైతుల రుణమాఫీ 10నెలల్లో ఏకకాలంలో చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రాష్ట్రంలో రైతు భరోసా, 2లక్షల వరకు ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా నిరూపించున్న కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. నిన్న జరిపిన బీఆర్ ఎస్ రైతు ధర్నా లో రైతులు ఎవరూ లేరని, రాజకీయ నిరుద్యోగులు మాత్రమే హడావిడి చేశారని పేర్కొన్నారు. బ్యాంక్ అకౌంట్, ఆధార్, పాస్ బుక్ లలో ఉన్న పేర్ల మధ్య తేడా వంటి సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయాధికారులను కలిసి మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి తప్పకుండా రుణమాఫీ చేస్తారని రైతులెవరూ అధైర్య పడవద్దని, రుణమాఫీ అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారని అన్నారు. సుమారు 18వేల కోట్లు రూపాయలు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ అయ్యాయని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఉదయం ధర్నా అని, సాయంత్రం మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాలలో ఉంటారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు రాముడి కృష్ణారెడ్డి, సోను నాయక్, రమేష్ నాయక్, శివ గౌడ్, జంగయ్య గౌడ్, నరేష్ నాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రష్యా ఖండంలోని... ఎల్ బ్రస్ పర్వతాన్ని ఆదిరోహించిన యువకుడు

### సన్మానించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు లిసోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు



**నవిపేట్, ఆగష్టు 23 (నిఘా న్యూస్):** నాళేశ్వర్ గ్రామంలోని రైతు కుటుంబం లో జన్మించిన ఆర్మూర్ మారుతి ఈ నెల 17వ తేదిన రష్యా ఖండంలోని ఎత్తైన ఎల్బ్రస్ పర్వతాన్ని ఆదిరోహించి స్వగ్రామం నాళేశ్వర్ కు విచ్చేసినా మారుతికి బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, గ్రామబివృద్ది కమిటి సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు, వివేకానంద యువ విభాగ్ వారు, నాళేశ్వర్ ప్రభుత్వ పాఠశాల విద్యర్థులచే ఈరోజ ఘనంగా బ్యాండ్ బాజలతో స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్బంగా పర్వతాన్ని ఆధిరోహించిన మారుతి మట్లాడుతూ గత సంవత్సరం కింద కిలిమాంజిరో పర్వతాన్ని ఆదిరోహించడం జరిగింది,ఆలాగే ఈ నెలలో రష్యాలోని ఎత్తైన ఎల్బ్రస్ పర్వతాన్ని ఆదిరోహించడం జరిగింది ఆన్నారు.నా లక్ష్యం ఏవరేస్ట్ శిఖరం ఆదిరోహించడమే ఆన్నారు. మారుతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణతో,పట్టుదలతో ఉంటే అనుకున్నది సాదించవచ్చని అన్నాడు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామబివృద్ది కమిటి సభ్యులు, సురేష్, మోహన్, వివేకనంద యువ విభాగ్ సభ్యులు శేఖర్, రఘు, రాకేష్, ఊదయ్, గ్రామస్థులు చిన్నదోడ్డి ప్రవిణ్, రమేష్, కృష్ణ, ఆరుణ్ తదితరులు ఉన్నారు.

## పూడూరు గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు



### ముక్త కంఠంతో వ్యతిరేకించిన గ్రామస్తులు

**మేడ్చల్, ఆగస్ట్ 23(నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామాన్ని మేడ్చల్ మున్సిపాలిటీలో విలీనం చేయడానికి శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో గ్రామస్తులు విలీనం చేయడాని ముక్త కంఠంతో వ్యతిరేకించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాన్ని తాత్కాలికంగా మేడ్చల్ మున్సిపాలిటీలో కలిపి ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తారనే అభిప్రాయ వ్యక్తం చేశారు.అందుకు అనుగుణంగానే రాత్రికి రాత్రి మౌఖిక ఆదేశాలు జారీ చేస్తూ ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.గ్రామ సర్పంచుల పదివికాలం ముగిసిన సమయంలో గ్రామాలను మున్సిపాలిటీ,జీహెచ్ఎంసిలో కలపడం ఏంటని ప్రశ్నించారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాలను కలుపుకొని పూడూరు మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పూడూరు గ్రామాన్ని మేడ్చల్ మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని గ్రామ పంచాయతీ గానే కొనసాగించాలని కోరుతూ ఎంపీవో సునీత, పంచాయతి కార్యదర్శి మధులకు వినతి పత్రం అందజేశారు.అదే విధంగా మండల పరిధిలోని మునీరాబాద్,(గౌడవెల్లి గ్రామాల ప్రజలు గుడ్లపోచంపల్లి మున్సిపాలిలో విలీనం చేయడానికి అంగీకారం తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ వార్డు సభ్యులు మల్లెల కృష్ణ, కోలా వెంకటేష్, తుపాకుల కృష్ణ,శేఖర్ రెడ్డి, శేషి కుమార్,గ్రామస్తులు జీ.పరమేష్,నక్క మల్లికార్జున్, అనంత్ రెడ్డి, కుమార్ యాదవ్,తుపాకుల మల్లికార్జున్, మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ ధర్నాలో రైతులు లేనే లేరు

### రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ కు లేదు



**బాలాపూర్, ఆగస్టు 23 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ఆ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్లలో చేయలేని రైతుల రుణమాఫీ 10 నెలల్లో ఏకకాలంలో చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో భాగంగా రాష్ట్రంలో రైతు భరోసా, 2లక్షల వరకు ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా నిరూపించున్న కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. నిన్న జరిపిన బీఆర్ ఎస్ రైతు ధర్నా లో రైతులు ఎవరూ లేరని, రాజకీయ నిరుద్యోగులు మాత్రమే హడావిడి చేశారని పేర్కొన్నారు. బ్యాంక్ అకౌంట్ , ఆధార్, పాస్ బుక్ లలో ఉన్న పేర్ల మధ్య తేడా వంటి సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయాధికారులను కలిసి మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి తప్పకుండా రుణమాఫీ చేస్తారని రైతులెవరూ అధైర్య పడవద్దని, రుణమాఫీ అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారని అన్నారు. సుమారు 18వేల కోట్లు రూపాయలు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ అయ్యాయని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఉదయం ధర్నా అని, సాయంత్రం మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాలలో ఉంటారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు రాముడి కృష్ణారెడ్డి, సోను నాయక్, రమేష్ నాయక్, శివ గౌడ్, జంగయ్య గౌడ్, నరేష్ నాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కూలి పనికి వెళ్లి మహిళ మృతి



**లోకేశ్వరం, ఆగష్టు 23 (నిఘా న్యూస్):** కూలి పనికి వెళ్లి మహిళ మృతి చెందిన ఘటన లోకేశ్వరం మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ అశోక్ వివరాల ప్రకారం దుర్గానగర్ తండాకు చెందిన లక్ష్మీ (32) కూలి పనికి వెళ్ళింది. అక్కడ కాలకృత్యాలకు వెళ్లి తిరిగి వచ్చిన ఆమె నోట్లోంచి నురుగు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com